పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 39 ఆదివారం 10-5-2026 పేజీలు 12 వెల 5/-

## ముఖ్యమంత్రిగా సువేందు అధికారి
# ప్రమాణ స్వీకారం

### బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ఘన కార్యక్రమం
### మోదీ సమక్షంలో బాధ్యతలు చేపట్టిన సువేందు
### మమతా ఆధిపత్యానికి ముగింపు పలికిన ఎన్నికలు

**కోల్‌కతా, మే 9 మీడియా టుడే**
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చారిత్రాత్మక మలుపు చోటుచేసుకుంది. భారతీయ జనతా పార్టీ తరఫున తొలి ముఖ్యమంత్రిగా సువేందు అధికారి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వాతంత్ర్యం తర్వాత బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ జాతీయ నేతలు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందే భారీగా పార్టీ కార్యకర్తలు, ప్రజలు అక్కడికి చేరుకున్నారు. బెంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైందంటూ బీజేపీ నేతలు వ్యాఖ్యానించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సువేందు అధికారి ప్రధానమంత్రి మోదీ ఆశీస్సులు తీసుకున్నారు. వేదికపై ఉన్న జాతీయ నాయకులతో కరచాలనం చేశారు. బెంగాల్ అభివృద్ధి, పరిపాలనలో కొత్త దిశగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 294 స్థానాల్లో 207 స్థానాలు గెలుచుకుని ఘన విజయం సాధించింది. పదిహేనేళ్లుగా కొనసాగుతున్న తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ముగింపు పలికాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆధిపత్యానికి గండి పడడంతో బెంగాల్ రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. సువేందు అధికారి ప్రస్తుతం బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొమ్మిదో వ్యక్తిగా నిలిచారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయనకు గట్టి పట్టు ఉంది. ఆయన తండ్రి సిసిర్ అధికారి గతంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. విద్యార్థి దశలో కాంగ్రెస్ విద్యార్థి విభాగం ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన సువేందు, అనంతరం తృణమూల్ కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగారు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న సువేందు అధికారి తర్వాత కాలంలో ఆమెకు ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా మారారు. నందిగ్రామ్ రాజకీయాల్లో ఆయన ప్రాధాన్యం మరింత పెరిగింది. రెండు సార్లు మమతాపై పోటీ చేసి



విజయం సాధించిన ఆయన ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పదవిని అధిరోహించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



## కొలువు తీరనున్న
# టీవీకే ప్రభుత్వం
### నేడే విజయ్ ప్రమాణస్వీకారం




**చెన్నై, మే 9 :మీడియా టుడే**
తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అనుమతించారు. దీంతో ఆదివారం ఉదయం 10.00 గంటలకు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

**కొత్త మంత్రివర్గంలో 9 మందికి అవకాశం**
చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది.

**వరుస ట్విస్టులతో...**
ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది.

## అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు
### ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



**సిద్దిపేట, మే 9: మీడియా టుడే**
అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మోడల్‌తో తెలంగాణ
# అభివృద్ధి: సీఎం రేవంత్

హైదరాబాద్, మే 9: ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. **CURE, PURE, RARE**గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు జఖ=జు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ూఖ=జు ఏరియాను మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న =ూ=జు ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## ఈదురుగాలులతో
# కూడిన వర్షం

**ఆసిఫాబాద్, మే 9 మీడియా టుడే**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అ య్యారు. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ప్రజలు వేడిమి, ఉక్క పోత నుంచి ఉపశమనం పొందారు. ఈదురుగాలుల బీభత్సానికి ఆసిఫాబాద్ మండలం అడదస్నాపూర్ గ్రామంలో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. కొత్త దెమ్మడి గూడ గ్రామంలో ఇంటిపైకప్పు రేకులు ఎగిరిపోయాయి. దహెగాం, కెర మెరి మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో మండ లంలోని దహెగాం, లగ్గాం, కుంచవెల్లితో పాటు తదితర వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని



కాపాడుకోవడానికి రైతులు ఇబ్బం దులు పడ్డారు. కొనుగోలు కేంద్రా ల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. సిర్పూర్(టి): మండల కేంద్రంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలో వార సంత ఉండడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బం దులు పడ్డారు. చిరువ్యాపారుల దుకాణా లు అతలాకుతలమయ్యాయి. గంట పాటు వర్షం కురియడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

## రూ.100 కోట్ల మనీ లాండరింగ్ కేసు..
# పంజాబ్ మంత్రి అరెస్టు

**పంజాబ్, మే 9 :మీడియా టుడే**
మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పంజాబ్ పరిశ్రమల శాఖ మంత్రి సంజీవ్ అరోరాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శనివారం అరెస్టు చేసింది. మోసపూరిత జీఎస్టీ లావాదేవీలతో రూ.100 కోట్ల నగదు అక్రమ రవాణా జరిగినట్టు ఆరోపణలు రావడంతో దర్యాప్తు ప్రారంభించిన ఈడీ తాజాగా మంత్రిని పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్టు చేసింది. ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్‌లోని మంత్రి సంజీవ్ అధికారిక నివాసం సహా మొత్తం ఐదు చోట్ల ఈడీ అంతకుముందు సోదాలు నిర్వహించింది. మంత్రికి సంబంధించిన వ్యక్తులు, కంపెనీల భవనాల్లో కూడా రెయిడ్స్ నిర్వహించిన అనంతరం మంత్రి సంజీవ్‌ను ఈడీ అరెస్టు చేసింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మంత్రికి సంబంధించిన వారు ఫేక్ కంపెనీల సాయంతో మొబైల్ ఫోన్ కొనుగోళ్ల పేరిట నకిలీ బిల్లులను సృష్టించారు. ఈ బిల్లుల సాయంతో అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, జీఎస్టీ రీఫండ్స్, ఇతర ఎగుమతి ఆధారిత ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకున్నారు. ఇలా అక్రమంగా వచ్చిన డబ్బును అక్రమంగా దుబాయ్‌కు పంపించి తిరిగి భారత్‌కు తీసుకొచ్చి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్టు అధికారులు ఆరోపిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి అరెస్టు ప్రాధాన్యం



సంతరించుకుంది. అయితే, ఆప్ నేతలు మాత్రం మంత్రి సంజీవ్ అరెస్టును ఖండిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల సాయంతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. 'ఈ ఈడీ రెయిడ్స్ ఉద్దేశం నల్ల ధనాన్ని వెలికి తీయడమో లేక ఇతర డాక్యుమెంట్స్‌ను వెలుగులోకి తేవడమో కాదు. బీజేపీలో చేరితే ఇవన్నీ పోతాయని రెయిడ్స్ ఎదుర్కొంటున్న వారికి ఒక సంకేతం పంపించడమే అసలు లక్ష్యం' అని పంజాబ్ ముఖ్యమంత్రి భగ్‌వంత్ మాన్ మీడియాతో అన్నారు.

# మా హక్కులు అడిగితే కేసులా : బీఆర్ఎస్ కౌన్సిలర్లు




**జోగులాంబ గద్వాల జిల్లా( మీడియా టుడే ప్రతినిధి ) మే 9**
జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన కో ఆప్షన్ నెంబర్ల ఎన్నిక చట్టబద్ధంగా జరగాల్సిన ఎన్నికను ఎన్నిక నియమావళికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారు అని కమిషనర్ ని కౌన్సిల్ సభ్యులుగా అడిగితే దానికి సమాధానం చెప్పకపోగా నేనింతే అనేటట్టు వ్యవహరిస్తూ పోలీస్ అధికారుల అండతో మమ్మల్ని ఇబ్బంది పెడుతూ మా హక్కులు మేము అడిగితే కమిషనర్ 10మంది దీ=ా కౌన్సిలర్ లపై, దీ=ా నాయకుడి పై కేసులు చేయడం కమిషనర్ అహంకారానికి నిదర్శనం అని ఆరోపించారు కో ఆప్షన్ ఎన్నికల లో భాగంగ మేము ఏప్రిల్ 23 నామినేషన్ దాఖలు కు చివరిరోజు కావడంతో మున్సిపల్ కార్యాలయం లో నామినేషన్ పత్రాలను స్వీకరించడానికి అధికారి అందుబాటులో లేకపోవడం దానికి ఒక విభాగాన్నికూడ ఏర్పాటు చేయకపోవడంతో అదే విషయాన్ని ఫోన్ ద్వార మున్సిపల్ కమిషనర్ ని సంప్రదించగా మీరు తెచ్చిన నామినేషన్ పత్రాలను అక్కడ ఇన్వర్డ్ లో ఇచ్చి వెళ్ళండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు మేము అక్కడ ఇవ్వం మీరు వచ్చేంత వరకు మేము నామినేషన్ పత్రాలను ఇవ్వం అని భీష్మించుకుని కూర్చొంటే మా హక్కులు మేము అడిగితే మమ్మల్ని పోలీస్ అధికారులను తప్పుదారి పట్టించి అక్రమ కేసులు నమోదు చేయించారని ఆరోపించారు.మేము ఏక్కడ కూడా మున్సిపల్ కార్యాలయం లో ఎవ్వరిని ఇబ్బంది పెట్టుకున్న ఎవ్వరి విధులకు ఆటంకం కలిగించకున్న మాపై తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. దీ=ా కౌన్సిలర్ లుగా మేము చెప్పేదొకటే ఈ కేసుల కు బయటపడేది లేదు కౌన్సిలర్ లుగా మా హక్కుల కోసం ప్రజల పక్షాన ఖచ్చితంగా కమిషనర్ ని నిలదీస్తాం తప్పుడు పని చేసే ప్రతి అధికారిని నిలదీస్తాం అని అన్నారు. అధికారులు ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని అణిచి వేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కేసు అయిన కౌన్సిలర్ లు పులిపాటి వెంకటేశ్ జగదీష్ గువ్వలగోపాల్ మోహన్ యాదవ్ సంటేన్న చిన్న రాముడు నరసింహ కమ్మరి సునీత గంగాళం మంజుల రాణి లత దీ=ా నాయకులు చిత్తారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి కేంద్ర ఎందుకు ప్రశ్నించడం లేదు

### బిజెపి నాయకులు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు..

### తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..

**జగిత్యాల మీడియా టుడే- మే 9**
రాష్ట్ర ప్రభుత్వం పై విరుచుక పడే జీవన్ రెడ్డి గారు రైతులకోసం కేంద్రంలో ఉండి రైతు వ్యతిరేక విధానాలతో అరిగోస పెడుతున్న భాజాపాను ప్రశ్నించకపోవడం దేనికి నిదర్శమని రైతులకు దీని మీద సమాధానం చెప్పాలని ముకేశ్ ఖన్నా డిమాండ్ చేశారు. భాజపా నాయకులు కనీస అవగాహనా లేకుండా మాట్లాడుతున్నారని,మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ గారి మీద జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ గారి పట్ల సోషల్ మీడియా లో పోస్టు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్లైన్ విధానంతో ఆన్లైన్ లో ట్రక్ షీట్ తో పాటు ధాన్యం తరలిస్తున్న వాహనాలకు జిపిఆర్ఎస్ వంటి సాంకేతిక సమస్యలతో కొనుగోలు 15 రోజులు ఆలస్యంగా ప్రారంభమైందని, రాష్ట్రంలోని మొక్క జొన్న, జొన్న పంటలను పిఎస్ఎస్ పరిధిలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలు మార్లు కోరినా కేంద్రం స్పందించలేదని దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో కూడా మొక్కజొన్న, జొన్న పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనడం లేదని, కేంద్రం తీసుకొచ్చిన నిబంధనలతో రైతులు ఇబ్బంది పడుతున్న సమయంలో నిబంధనలు సడలించి ముఖ్యమంత్రి పాత పద్ధతిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని, మొక్క జొన్నలను కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన



చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం కనీస మద్దత్తు ధర (ఎంజూ) ప్రకటించి వదిలేస్తుందని,ఉత్పత్తిలో 25% మాత్రమే సేకరించాలని షరతులు పెట్టిందని, కేంద్రం ధాన్యాన్ని ఎలాగైతే టఎఱ ద్వారా కొనుగోలు చేస్తుందో, అదే తరహాలో మొక్క జొన్నలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని, 25% పరిమితి ఎత్తి వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పులి. నర్సయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గంగం. జలజ, పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ద్యావన్ పల్లి. రాజేందర్, కార్యదర్శి నాగ బూషణం, ఉషాకోల. గంగాధర్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గోలీలకే పరిమితం.. కార్మికుల ప్రాణాలతో చెలగాటం..

### సింగరేణి ఆసుపత్రుల్లో అరకొర సౌకర్యాలు




**కొత్తగూడెం: మీ 9 మీడియా టుడే**
పేరుకే ప్రధాన ఆసుపత్రి ఆధునిక భవనాలు మౌలిక సదుపాయాలు ఉన్నట్టు కనిపిస్తున్న లోపల అందాల్సిన మెరుగైన వైద్యం మందులకు పరిమితం బొగ్గు గని కార్మికుల రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు లాభాలు తెస్తుంటే వారి ఆరోగ్య బాధ్యత చూడాల్సిన సింగరేణి ఆసుపత్రులు మాత్రం నిర్లక్ష్యానికి నిలయాలుగా మారుతున్నాయి. గతంలో కార్పొరేట్ స్థాయి వైద్యానికి పేరుగాంచిన సింగరేణి ఆసుపత్రుల్లో నేడు పరిస్థితి దారుణంగా తయారైంది. ఏ జబ్బుతో వెళ్లినా డాక్టర్లు కేవలం పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్ గోలీలు ఇచ్చి పంపిస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు నిపుణుల కొరత రెఫరల్ కష్టాలు ప్రధాన ఆసుపత్రుల్లో సైతం స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత వేధిస్తోంది తీవ్రమైన అనారోగ్యంతో వెళ్తే కనీస పరీక్షలు చేయకుండానే 'పై ఆసుపత్రికి వెళ్ళండి' అంటూ హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. దీంతో అత్యవసర సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. క్వాలిటీ లేని మందులు సరఫరా చేస్తున్నారని, ఫలితంగా జబ్బులు తగ్గడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**టెస్టుల పేరుతో కాలయాపన**
డయాగ్నోస్టిక్ సెంటర్లలో స్కానింగ్ ఇతర రక్త పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. మిషన్లు పని చేయడం లేదని సాకులు చెబుతూ ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికులు తమ వేతనం నుంచి మెడికల్ బెనిఫిట్స్ కోసం కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నా, దానికి తగిన వైద్యం అందడం లేదని కార్మికులు రిటైర్డ్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణి ఆసుపత్రుల్లో వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలని కార్మికులు కోరుతున్నారు. కేవలం గోలీలతో సరిపెట్టకుండా, ఆధునిక వైద్య పరికరాలతో పూర్తిస్థాయి చికిత్స అందించాలని డిమాండ్ చేస్తున్నారు

# కొడకండ్ల మండలంలో దయన్న సుడిగాలి పర్యటన

### గ్రామ గ్రామాన జనసంద్రంగా మారిన ప్రజలు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే 09:**
ప్రజల కష్టాల్లో ముందుండే నాయకుడు కార్యకర్తల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిన ఆత్మీయ నేత పేదల కోసం పరితపించే ప్రజానాయకుడు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కొడకండ్ల మండలంలో నిర్వహించినసుడిగాలి పర్యటనతో మండలమంతా రాజకీయ వేడిని రగిలించారు. ఈ సందర్భంగా మండలంలోని జీబీ తండలో మాజీ సర్పంచ్ మంజుల కుటుంబ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన సోషల్ మీడియా నాయకులు జి. బాలాజీ దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ యువజన నాయకులు బోదాస్ సాయికుమార్ మరియు ఏడునుతుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొట్ల శ్రీను కుమార్తె వివాహ మహోత్సవాలకు హాజరై నూతన



వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందిన వార్డు సభ్యులు సోమ్లి వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండలం ఎస్టి సెల్ అధ్యక్షులు భూక్యా మాగ్యా నాయక్ కాలు శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. దయన్న రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా ప్రతి గ్రామంలో మహిళలు, యువత, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. దయన్న మా కుటుంబ సభ్యుడు" అంటూ ప్రజలు ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమంలో నాయకులు సిందే రామోజీ, పేరం రాము, అమరేందర్ రెడ్డి, జె ప్రభాకర్,సతీష్ గౌడ్, కుమార్, అసిఫ్, షేన్న, సోమన్న, వీరేష్, బాషా, రాంజీ, వెంకటేష్, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బీఈడీ కళాశాల పై కేయూ వీసీ ప్రశంసలు

### - విద్యార్థుల శిక్షణ, ఫలితాలపై అధికారులు సంతృప్తి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే9(మీడియా టుడే):**



గిరిజన సంక్షేమ శాఖ, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న గిరిజన బీఈడీ కళాశాల ఐటిడీఏ పీఓ బి. రాహుల్ పర్యవేక్షణలో అద్భుతంగా కొనసాగుతోందని కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ భవాని తెలిపారు. శుక్రవారం వరంగల్ కాకతీయ యూనివర్సి టీలో జరిగిన మోడరేషన్ కమిటీ సమావేశంలో వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డిని కలిసి కళాశాల కార్యకలాపాలపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల స్థాపన లక్ష్యాలు, గిరిజన విద్యార్థులకు కల్పిస్తున్న విద్యా అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలు, కళాశాల సాధిస్తున్న ఫలితాలు, ఉపాధ్యాయులుగా స్థిరపడుతున్న గిరిజన విద్యార్థుల సేవల గురించి వివరించినట్లు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ వీసీ, విద్యా విభాగం అధికారులు అందిస్తున్న సహకారంతో కళాశాల మంచి ఫలితాలు సాధిస్తోందని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మొదటి, రెండో సంవత్సరం విద్యార్థుల రికార్డులను మోడరేషన్ కమిటీ ముందు పరిశీలనకు ఉంచగా, అధికారులు సంతృప్తి వ్యక్తం చేసి ప్రశంసించినట్లు తెలిపారు. విద్యార్థులు రూపొందించిన రికార్డులు, శిక్షణ అంశాలు నాణ్యతతో ఉన్నాయని విద్యా విభాగం అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ రామనాథ్ కిషన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ విజయలత, విద్యావిభాగం ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు మరియు మోడరేషన్ బోర్డు సభ్యులు కళాశాల సిబ్బందిని విద్యార్థులను అభినందించారు. కాకతీయ యూనివర్సిటీకి హాజరైన కళాశాల బృందంలో ధనలక్ష్మి, రాంబాబు, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల మనసులు గెలుచుకున్న పోలీస్ అధికారి...

### ఎస్ఐగా పదోన్నతి పొందిన రమేష్ గౌడ్ కు ఘన సన్మానం

**జనగామ జిల్లా మీడియా టుడే మే 09:**




కొడకండ్ల మండలంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలిచి శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేసి తన నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న శ్రీ రమేష్ గౌడ్ ఎస్ఐగా ప్రమోషన్ రావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు ఎస్ఐగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా రమేష్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో కఠినత్వం... ప్రజల పట్ల మానవత్వం... సేవలో నిబద్ధత..ఇవే రమేష్ గౌడ్ ప్రజలకు మరింత చేరువ చేశాయని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో కూడా ఇదే సేవా స్ఫూర్తితో పనిచేసి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

### మిర్యాలగూడలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మే 9 (మీడియా టుడే):**
మిర్యాలగూడ పట్టణ ప్రజల దశాబ్దాల ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి సాగర్ రోడ్డుపై నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్భంగా స్థానిక వన్ టౌన్, టూ టౌన్ సీఐలు, ట్రాఫిక్ పోలీసు అధికారులతో కలిసి రహదారి పరిస్థితులను పర్యవేక్షించారు. గత నాలుగు రోజులుగా మారుతున్న ట్రాఫిక్ గమగమనాలు, కొత్త డివైడర్ల వల్ల కలుగుతున్న మార్పులను అధికారులతో కలిసి విశ్లేషించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడారు. మిర్యాలగూడకు అవసరమైన అదనపు పోలీస్ సిబ్బందిని వెంటనే కేటాయించాలని కోరారు. కేవలం జరిమానాలు విధించడం కాకుండా, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కొత్తగా మారుతున్న నిబంధనల వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపకుండా చూడాలని, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు నిర్దేశిత పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయాలనీ కోరారు. పర్యవేక్షణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ప్రజల క్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ట్రాఫిక్ రద్దీని తగ్గించి, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు కూడా నిబంధనలను పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. నేషనల్ హైవే నిబంధనలు,పట్టణ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్న ఈ చర్యలు భవిష్యత్తులో మిర్యాలగూడ రూపురేఖలను మారుస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి..

**నిజామాబాదు, మే 09 (మీడియా టుడే ప్రతినిధి):**



నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహం ప్రతిష్ఠాపన మహోత్సవంలో శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి గ్రామాభివృద్ధికి తనవంతుగా సహాయసహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ధర్పల్లి మున్నూరుకాపు కల్యాణ మండపంలో వివాహానికి హాజరైన ఎమ్మెల్యే అంతకు ముందు ధర్పల్లి మున్నూరుకాపు కల్యాణ మండపంలో జిన్నా లచ్చారెడ్డి కుమారుడి వివాహానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి మండల అధ్యక్షులు ఆర్మూర్ బాల్ రాజు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, నరేష్, ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్, పకృతి వైద్యాలయాలకు శంకుస్థాపన

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



నాగులవంచ గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్ పకృతి వైద్యాలయాలకి వేదోక్త మంత్ర పఠనాలతో శనివారం ఉదయం భూమి పూజ నిర్వహిం చారు. ఈ విద్యాసంస్థలో కేజీ నుంచి పీజీ వరకు విలువలతో కూడిన ఉచిత కంప్యూటర్ విద్య తో పాటు అగ్రిటేక్ లో సాంకేతిక శిక్షణ అంది ంచడం జరుగుతుందని శ్రీ సత్యసాయి సంస్థ ల బాధ్యులు వెల్లడించారు. నాగులవంచ లో జన్మించిన ఆంధ్రా రాష్టానికి చెందిన విజయవాడ వాసి చల్లా కోటయ్య 3 కోట్ల రూపాయల విలువైన 5ఎకరాల భూమిని దానం చేశారు శంకుస్థాపన అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సీతంపేట సర్పంచ్ ఆళ్ల మణెమ్మ, వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా), బయ్యన బాబు (ఎన్ ఆర్ ఐ సీతంపేట), డైరక్టర్ లు చల్లా కోటయ్య, మాధవరపు నాగేంద్ర(ఎం), వంగవేటి భాస్కర్ రావు(నేలకొండపల్లి), శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్, శ్రీ సత్యసాయి ధ్యానమండలి చైర్మన్ బిక్షమ్మ గురూజీ, మాదిరాజు రామచంద్రరావు, చెరుకూరి కృష్ణమూర్తి, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్ దొడ్డి నరసింహారావు

**నడిగూడెం ,మే 09,(మీడియా టుడే):**



మండలంలోని ఈ కే పేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఎండ తీవ్రత నేపద్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్బిరెడ్డి సుధాకర్ రెడ్డి అబ్బిరెడ్డి నాగిరెడ్డి, అబ్బిరెడ్డి వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి: ప్రిన్సిపాల్ పి. శంకరయ్య

**మే 14 నుండి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం.. జూన్ 8 ఆఖరి తేదీ**

**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే,09):**



మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్వాల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ పి. శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు సాంకేతిక కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రవేశాలకు సంబంధించిన అర్హతలను వివరిస్తూ.. 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఊఙ.వశ్రీఝఅస్త్రుఋఝ.ష్ట్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మే 14, 2026 నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జూన్ 08, 2026 వరకు గడువు ఉంటుందని ఆయన వివరించారు. దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థులకు ఏవైనా సందేహాలు కలిగితే నివృత్తి కోసం 8985415042, 8500467702, 8185846115 నంబర్లను సంప్రదించవచ్చని శంకరయ్య తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో దరఖాస్తులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత

**అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి**

**ఈనెల 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి**

**సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది**

**అభివృద్ధికి మూలమైన జనగణ లో పాల్గొనండి.**

**జనగణన పై అవగాహన వాక్ ర్యాలీ ని ప్రారంభించి పాల్గొన్న అదనపు కలెక్టర్**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.




జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం-మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం ముగింపు

**ఐటిడీఏ పీఓ కు తల్లిదండ్రుల అభినందనలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే9(మీడియా టుడే):**

ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించిన 15 రోజుల వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ముగిసిందని పీఎంఆర్సీ ఏసీఎంవో రమేష్ తెలిపారు. శనివారం భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జీసీడీవో అలివేలు మంగతాయారుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకున్న నృత్యాలు, పాటలు, యోగ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏసీఎంవో రమేష్ మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్‌లు



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రతిరోజూ సాధన చేసి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. జీసీడీవో అలివేలు మంగతాయారు మాట్లాడుతూ, విద్యార్థులు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రత్యేక ఆసక్తి చూపి ప్రతిభ కనబరిచారని అభినందించారు. వేసవి సెలవుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు శిబిరంలో నేర్చుకున్న అంశాలపై తమ అనుభవాలను పంచుకున్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఇటువంటి శిబిరాలు విద్యార్థుల్లో కళలు, క్రీడల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు చదువులోనూ ప్రోత్సాహం కలిగిస్తున్నాయని తెలిపారు.

గిరిజన విద్యార్థుల అభివృద్ధికి ఐటిడీఏ పీఓ రాహుల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం క్యాంపు ఇంచార్జ్ సీహెచ్ సుభద్ర, అసిస్టెంట్ క్యాంపు ఇంచార్జ్ పి.జే నాగరాజు, హెచ్‌డబ్ల్యూఓ వసంత్, పీడీ మహాలక్ష్మి, పీఈటీలు, రిసోర్స్ పర్సన్స్ నటరాజ్, అజ్మీరా విజయలక్ష్మి, నాగలక్ష్మి, సుజాత ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం

**దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలి : దేవి ప్రసన్న, వెంకట నరసయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే9(మీడియా టుడే):**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కమిటీల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త జిల్లా చైర్మన్ నియామక ప్రక్రియ ప్రారంభమైనట్లు భద్రాద్రి డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న, జిల్లా అబ్జర్వర్ వెంకట నరసయ్య తెలిపారు. ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్జర్వర్‌గా వెంకట నరసయ్యను నియమించిన నేపథ్యంలో, శనివారం ఆయన డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పదవికి ఆసక్తి గల దళిత నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు డిసిసి జిల్లా క్యాంపు కార్యాలయంలో దేవి ప్రసన్న, వెంకట నరసయ్య సమక్షంలో దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి అర్హులైన దళిత నాయకులు హాజరై దరఖాస్తు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మూడునియోజక వర్గాల మండల అధ్యక్షులను ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అనుమతితో జిల్లా లోని ఖమ్మం, పాలేరు,మధిర నియోజక వర్గాలలోని అన్ని మండల అధ్యక్షులుగా నియమించినట్లు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కేలోత్ దేవ్ సింగ్ ను, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొప్పుల అశోక్ ను, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా తోట వీరభద్రం ను,కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటరెడ్డిని, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొడాలి గోవిందరావు ను, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా భానోత్ కిషోర్ ను, మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా గుడిపూడి బుచ్చిరామయ్య ను,చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా కన్నేబోయిన గోపి యాదవ్ ను, బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా కర్నాటి రామకోటేశ్వరరావు ను, మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా పారుపల్లి విజయ్ ను, ఎర్రుపాలెం మండల



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా బొగ్గుల శ్రీనివాసరెడ్డిని, మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా తలుపుల వెంకటేశ్వర్లు ను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు అందించి, పార్టీని అభివృద్ధి పరిచిన మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు, ముందు ముందు అధినాయకత్వం సహకారంతో గత మండల అధ్యక్షులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా నూతనంగా నియమించబడిన మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కమిటీల ఏర్పాటుకు సహకరించిన టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, మాజీ కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లకు కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

# మధర్ థెరీసా ఆశ్రమం ఖమ్మంలో అనాథలకు అన్నదానం

### యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛందం సేవా సంస్థ




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సామాజిక సేవా, పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదలు, అనాథలకు వివిధ ఆశ్రమాల్లో మానసిక వికలాంగులు, వృద్ధులకు పండ్లు అన్నదానం కార్యక్రమం నిరంతరం నిర్వహించడం జరుగుతుందని కులాలకు మతాలకు అతీతంగా యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సేవా సంస్థ పనిచేస్తోందిని ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ, డాక్టర్ ఎస్.కె.జాఫర్ తెలిపారు. ఈ రోజు ఖమ్మం నగరంలోని యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛందం సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు మదర్ థెరీసా ఆశ్రమంలో వృద్ధులు, అనాథలకు అన్నదానం ఆహార పదార్థాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆహార పదార్థాలు పంపిణీ చేసి ఆశ్రమ వాసులతో కొంత సమయం గడిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో పాల్గొని నిరుపేదలకు అండగా నిలవాలని వారు కోరారు. కోరారు. మానవ సేవే మాధవ సేవ అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తమ యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛందం సేవా సంస్థ అనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని అనాథలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛందం సేవా సంస్థ సభ్యులు వీ.డి.ఐ. జయరాజ్ ఉపాధ్యక్షుడు, గిరి కోశాధికారి, రాకం శ్యామ్ బాబు సహాయ కార్యదర్శి, సభ్యులు జిజ్జి జాకో,సైదులు, జై సన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హెచ్చరిక



ములుగు జిల్లా మే09(మీడియా టుడే)
యాసంగి (రబీ) 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన 149 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన కొనుగోలు ప్రక్రియపై కీలక సూచనలు చేశారు.

**ప్రధానాంశాలు:**
అప్రమత్తత: అకాల వర్షాల ముప్పు ఉన్నందున, కేంద్రాల్లోని ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పడం వంటి ముందస్తు జాగ్రత్తలు ఖచ్చితంగా తీసుకోవాలి. నాణ్యత ప్రమాణాలు: రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి, ప్యాడీ క్లీనర్లు ఉపయోగించి నాణ్యతా ప్రమాణాల మేరకు సిద్ధం చేయాలి. వ్యవసాయ అధికారుల నుండి టోకెన్లు పొందిన తర్వాతే కాంటాలు నిర్వహించాలి. మిల్లులకు తరలింపు: తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపాలి. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే గ్రాూజూ, IKP, GCC, FPO కేంద్రాల నిర్వాహకులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు: ధాన్య సేకరణలో సమస్యలు తలెత్తితే పరిష్కరించేందుకు ములుగు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ (ఫోన్: 9347416178) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ, పౌరసరఫరాల శాఖ అధికారులు సయ్యద్ షా ఫైసల్ హుస్సైని, కృష్ణవేణి, డీఆర్డీఏ పీడీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు దంపతుల వివాహ వేడుకలు



**ములుగు జిల్లా(మల్లంపల్లి)మే09(మీడియా టుడే)**
ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు - శ్రీలత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు మల్లంపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఈ వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, లక్ష్మణ్ బాబు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో లక్ష్మణ్ బాబు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో మల్లంపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, జిల్లా నాయకులు నారోజు హరినాథ్, భూక్య దేవేందర్, అజ్మీరా సోమ్లా, ఆకుల రమేష్, దొంతురాల రవీందర్, ఇమ్మడి ప్రవీణ్, ఇనుముల నారాయణ, ఎం. పెళ్లి శంకర్, జిల్లా యూత్ నాయకులు చోటు మొహమ్మద్, రాజు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధిత కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి మంత్రి సీతక్క భరోసా

### ఆర్థిక సాయంతో మానవత్వం

**ములుగు మున్సిపాలిటీ (బండారుపల్లి)మే09 (మీడియా టుడే)**
కష్టకాలంలో ఉన్న పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండటంలో తాను ఎప్పుడూ ముందుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) మరోసారి చాటిచెప్పారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ జింజిరాల దేవయ్య గారిని శనివారం ఆమె పరామర్శించారు. నేరుగా దేవయ్య గారి నివాసానికి వెళ్లిన మంత్రి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యాధి పట్ల ఏమాత్రం అధైర్యపడవద్దని, మనోధైర్యంతో ఉంటే త్వరగా కోలుకోవచ్చని భరోసా కల్పించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన దేవయ్య లాంటి సీనియర్ నేతలకు ప్రభుత్వం మరియు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, దేవయ్య గారి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి సీతక్క తన వంతుగా ఆర్థిక సాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మంత్రి స్వయంగా ఇంటికి వచ్చి ధైర్యం చెప్పడంపై దేవయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి



రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లుట్ల రాజన్న, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు.

# స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం హేయమైన చర్య..

### 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 9**
2003 డీఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఫ్రూూ) వర్తింప చేయాలని గౌరవ డివిజన్ బెంచ్ స్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ (ఫ్రూూ) వేయడం హేయమైన చర్య అని **PRTU TS** రాష్ట్ర . అసోసియేటెడ్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం రోజు మెదక్ లో మాట్లాడుతూ..01-09-2004 కు ముందు నోటిఫికేషన్ జారీ చేసి, అనంతరం నియామకాలు పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తోందని వారు గుర్తు చేశారు. ఇదే విధంగా పలు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 57/4, 57/5 ప్రకారం అమలు చేశాయనీ మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు తెలుపడం జరిగింది ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో ం+జుజీూజ నాయకత్వం జరిపిన చర్చల్లో కూడా ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిన విషయాన్ని వారు ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పులను, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్నీ పరిగణనలోకి తీసుకోకుండా అధికార యంత్రాంగం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడం సరికాదని వారు విమర్శించారు. ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి, కోర్టు ఉత్తర్వుల ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల కోసం **PRTU TS** నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమములో 2003 డీఎస్సీ బాధితులు. తాళ్ళ శ్రీనివాస్, సుంకరి కృష్ణ, రాఘవేందరు, అంజిబాబు, ఇమ్మడి సంతోష్ కుమార్, శిరేగే చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జనాగ్రహ సభను విజయవంతం చేయాలి

### భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్




**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి. మే 9**
జిల్లా కార్యాలయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జనాగ్రహ సభకు విచేయుచున్న సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జనగ్రహ సభకు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ 800 కోట్ల నిధుల శంకుస్థాపన చేసేందుకు వస్తున్నందుకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తరపున నరేంద్ర మోదీ కి స్వాగతం సుస్వాగతం తెలియజేస్తున్నాము అని అన్నారు. మెదక్ జిల్లా నుండి మోదీ సభకు 96 బస్సులు మరియు 120 కార్లు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నం అని తెలిపారు. ఏవిధంగా బెంగాల్లో విజయంసాధించామో అదేవిధంగా రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండాను ఎగరవేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, కౌన్సిలర్ పబ్బ రాజమని, జిల్లా వ్యాపార వాణిజ్య సేల్ కన్వీనర్ బిక్షపతి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, జిల్లా నాయకులు లోకేష్ మధు విటలేష్ మనోజ్ కొల్చారం మండల అధ్యక్షులు హరీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహారాణా ప్రతాప్ విగ్రహ ఏర్పాటుకు కృషి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**నిజామాబాదు, మే 09 (మీడియా టుడే ప్రతినిధి):**



నగరంలో మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహారాణా ప్రతాప్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చరిత్రలో అత్యంత ధైర్యవంతుడైన రాజుల్లో మహారాణా ప్రతాప్ ఒకరన్నారు. స్వామిమాణం దేశభక్తి ధైర్య సాహసాలకు ఆయన ప్రత్యేకగా నిలిచారని కొనియాడారు. మొగల్ చక్రవర్తి అక్బర్ ఆధిపత్యానికి ఎదురుగా నిలిచి స్వాతంత్రం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ప్రధానంగా హల్దీ గాటి యుద్ధం ఆయన వీరత్వానికి గుర్తుగా నిలిచిందన్నారు. ఆయన రాజ్యం కోల్పోయిన ఆత్మగౌరవాన్ని కోల్పోలేదన్నారు శత్రువులకు తలవంచకుండా అడవుల్లో కష్టాలు పడుతూ జీవించారని గుర్తు చేశారు. నేటి యువత మహారాణా ప్రతాప్ సింగ్ జీవితశీ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బొందిల రజక సంఘం అధ్యక్షుడు బొందిల బలరాం సింగ్, కార్యదర్శి నరేష్ సింగ్ కోశాధికారి మహేందర్ సింగ్, ఉపాధ్యక్షుడు తులసిరాం, విజయ్ సింగ్, రమేష్ సింగ్, లఖన్ సింగ్, బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, నాయకులు పవన్ ముందడ, గోసేవ ప్రతినిధి ధాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరం, ఎదులాపురం మున్సిపాలిటీ వెంకటగిరి గ్రామంలో జరిగిన పలు శుభకార్యాలలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం, మధుర నగర్ వాస్తవ్యులు కొల్లి శరత్ కృష్ణ-విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాయి నాగ గిరిధర్ వివాహం, ఏలూరు జిల్లా వాస్తవ్యులు బండి శ్రీనివాసరావు-ధనలక్ష్మి దంపతుల కుమార్తె హర్షశ్రీతో శుక్రవారం రాత్రి జరగగా, శనివారం పెళ్లి కుమారుడు స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతంలో నామ పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం వైరా రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం 7వ డివిజన్‌కు చెందిన దొంగల నాగరాజు-రేణుక దంపతుల కుమార్తె శైలు వివాహం టేకులపల్లి వాస్తవ్యులు గోళ్ల విజయ కుమారుడు మనోహర్‌తో జరుగగా, వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వెంకటగిరి మాజీ సర్పంచ్ మొర్రి మేకల నాగేశ్వరరావు యాదవ్ కుమారుడు డాక్టర్ ప్రసాద్ వివాహం సౌమ్యతో ఇటీవల జరగగా మాజీ ఎంపీ నామ వారి స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, దొంగల సత్యనారాయణ, కౌన్సిలర్ మొర్రిమేకల సత్యనారాయణ, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, చిలకల వెంకటనరసయ్య, చిత్తారు సింహాద్రి, మల్లీడి వెంకటేశ్వరరావు, పొదిల పాపారావు, చావా రవి, దత్తు మధు, గోనె వెంకటనారాయణ, దగ్గుబాటి గోపయ్య, వాకదాని కోటేశ్వరరావు, అప్పారావు, కృష్ణ, దుర్గా ప్రసాద్, గుర్రా చందర్ రావు, వట్టే నగేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళసోదరి మనులందరికీ భారీ కానుక

**మహిళా సంఘాలకు శుభవార్త బ్యాంకు రుణాలకు డాక్యుమెంటేషన్ సర్వీస్ చార్జీల రద్దు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు**

**సీఎం రేవంత్ అన్నా గారికి మంత్రి సీతక్క గారికి ధన్యవాదాలు**

**ఏటూరు నాగారం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు**



**(ఏటూరునాగారం మండలం)మే 09(మీడియా టుడే)**
మహిళా సంఘాల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అర్హత కలిగిన ఎస్హెచ్జీలకు అందిస్తున్న ఐదు లక్షల వడ్డీ లేని రుణాలు పరిమితిని 10 లక్షల వరకు ప్రభుత్వము పెంచింది 10 లక్షల వరకు మహిళా సంఘాలు తీసుకునే బ్యాంకు రుణాలకు సంబంధించిన వడ్డీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఏడాది 2500 కోట్లను మహిళా సంఘాల కోసం ఖర్చు చేయనున్నట్టు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూర్య సీతక్క గారు తెలియజేసినారు రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు హర్షం వ్యక్తం చేశారు. గతంలో దీ=వా ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకే వడ్డీలేని రుణ పరిమితి ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రూ.10 లక్షలకు పెంచి, పూర్తి వడ్డీని ప్రభుత్వమే నేరుగా బ్యాంకులకు చెల్లిస్తుంది. ఇది తెలంగాణ మహిళలకు, ముఖ్యంగా మన ములుగు జిల్లా ఆడబిడ్డలకు రేవంత్ అన్న మంత్రి సీతక్క గారు ఇచ్చిన భారీ కానుకఅని అన్నారు.

**ములుగు జిల్లాకు లబ్ది**
మన ములుగు జిల్లాలో 15,000 పైగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.మహిళలు ఈ పథకంతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. మంత్రి సీతక్క అక్క ప్రత్యేక చొరవతో ములుగు జిల్లా మహిళలకు ఈ పథకం 100% వరకు చేరుతుంది అని తెలిపారు.పదేళ్లు దీ=వా మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంది. కానీ రేవంత్ అన్న మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు, రూ.500 గ్యాస్, ఇప్పుడు రూ.10 లక్షల వడ్డీలేని రుణం - ఇది కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పని నిదర్శనంఅని అన్నారు ములుగు జిల్లా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకోవాలని, కుటీర పరిశ్రమ మిషన్, కుట్టు మిషన్ ఎంబ్రాయిడింగ్ బ్యూటీ పార్లర్ వివిధ కుటీర పరిశ్రమలు పెట్టుకోవడానికి ఉపయోగపడుతుందని పిలుపునిస్తున్నాను. సీఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రి సీతక్క అక్కకు ములుగు జిల్లా మహిళల తరఫున కృతజ్ఞతలుమంత్రి సీతక్క గారికి తెలియజేసినారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

**సూర్యాపేట జిల్లాను బి యన్ రెడ్డి జిల్లాగా మార్చాలి**

**ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**ఘనంగా అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 09,మీడియా టుడే.**
భూమి బుక్తి విముక్తికై నైజాం రజాకారుల వ్యతిరేకంగా పోరాడిన వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని కోరారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి 18వ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల ఆకృత్యాల క్రింద పీడించబడుతున్న తెలంగాణ ప్రజలకు అండగా నిలబడి చైతన్యాన్ని నింపి ఆంధ్ర మహాసభ పేరుతో ఎర్ర జెండా చేత పట్టి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్దికాయల ఓంకార్ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి రావి నారాయణరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు నల్ల నరసింహులు లాంటి వీరుల చరిత్రను ముందు తరాలకు అందించే విధంగా పాఠ్యపుస్తకలలో పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి సంపాదనే ధ్యేయంగా ప్రజా సమస్యలను విస్మరించిన పాలక పార్టీలకు నాయకులకు కనువిప్పు కలిగించే విధంగా ఆదర్శ త్యాగధనుల చరిత్ర తెలుసుకోవడం ఎంతో అవసరం అన్నారు. దోపిడీ పీడనలకు విముక్తి కలిగించాలంటే ఎంతో విలువలతో కూడిన ఎర్ర జెండా పట్టిన కార్యకర్తలకు సాధ్యమవుతుందని ఇది చరిత్ర చెప్పిన సాధ్యమని ఆ దిశలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యకర్తలు ఆటంకాలను అధిగమించి పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గుర్తుగా సూర్యాపేట జిల్లాను బిఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే ట్యాంకుబండు పై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు వంగల రాగసుధ జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు

**మానసిక స్థితి సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం సింగంచెరువు తండాకు చెందిన అలియగొన మల్లమ్మ (65) కనిపించడం లేదంటూ ఆమె కుమారుడు అలియగొన శ్రీశైలం యాదవ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ నెల 2న ఇంటి నుంచి వెళ్లిన మల్లమ్మ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, పరిచయస్తులు, చుట్టుపక్కల ప్రాంతాలు, పలు ఆశ్రమాల్లో గాలింపు చేపట్టినా ఆచూకీ లభించలేదని తెలిపారు.



మల్లమ్మ మానసిక స్థితి సరిగా లేకపోవడంతో గతంలో కూడా పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. తండ్రి మల్లేష్ మృతి అనంతరం ఆమె ఎక్కువగా కుమార్తె బాలమణి వద్ద ఉండేదని, అప్పుడప్పుడు కుమారుల వద్ద కూడా నివసించేదని పేర్కొన్నారు. తల్లి ఆచూకీ కోసం అన్ని ప్రాంతాల్లో వెతికినా సమాచారం లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శ్రీశైలం యాదవ్ తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**బిరంగుడా డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్**

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 9 :**



ఆదివారం సాయంత్రం 3 గంటలకు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు. కమిటీ ప్రత్యక సమావేశం ఏర్పాటు చేసుకొని భీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న విద్యాసంస్థల యాజమాన్యాలు ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజ్, అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్, కృష్ణవేణి స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఈ ప్రాంతంలో ఉన్న వివిధ ఆలయ కమిటీల కార్యవర్గ సభ్యులు, వివిధ కాలనీల రిటైర్డ్ ఉద్యోగులకు బిరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వీవీఐపీ పాస్ లు ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈర్ల రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో లక్షల కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలకు వివరించడానికి ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 8 వేల కోట్లతో చేసిన పనులను ప్రారంభిస్తారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ భద్రత విషయంలో ఎంతో కఠినమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశం ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు. ఎన్నెన్నో అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందన్నారు. నిస్వార్థంగా నీతిగా, నిజాయితీగా సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి ప్రత్యక ఆహ్వానాలు పెద్దలకు, మేధావులకు ఇచ్చి గౌరవించుకునే ఆనవాయితీ ఒక్క భారతీయ జనతా పార్టీకే ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజి రెడ్డి, మహిళా నాయకురాలు అనూష, ఉపాధ్యక్షులు చీమలదారి శ్రీహరి, నిమ్మల శ్రీధర్ రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, నాయకులు అనిల్, వేణుగోపాల్, విశ్వనాథం, భాస్కర్ ముదిరాజ్, ఎగొండ, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

**తెల్లాపూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 9**



సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల సేవలు అత్యంత ప్రశంసనీయమని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

## జనగణన-2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే) మే 9**



జనగణన-2027లో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. మే 10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.మే 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం లో కూడా జనగణన ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఈ జనగణనను తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## ఓడవాడ ప్రజలకు ఊరట కొత్త బోరింగ్‌తో తీరిన తాగునీటి కష్టాలు



**ములుగు జిల్లా (ఏటూరునాగారం)మే 09(మీడియా టుడే)**
మండల కేంద్రంలోని ఓడవాడ (1వ వార్డు) ప్రజల తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గారు, యుద్ధ ప్రాతిపదికన నూతన బోరింగ్‌ను ఏర్పాటు చేయించి ప్రారంభించారు.

**హామీ నిలబెట్టుకున్న సర్పంచ్:**
ఎన్నికల సమయంలో లేదా సమస్య దృష్టికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ప్రజల అవసరాల కోసం సర్పంచ్ ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతల ఎల్లయ్య గారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి, మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.సమిష్టి కృషితో సత్వర పరిష్కారం వార్డు మెంబర్ అంగల వీరన్న పర్యవేక్షణలో ఈ బోరింగ్ పనులు సజావుగా సాగి, విజయవంతంగా పూర్తయ్యాయి. ఏళ్ల తరబడి నీటి కోసం ఎదురుచూస్తున్న తమకు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బోరింగ్ వేయించడం పట్ల ఓడవాడ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్‌కు స్థానిక ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## శిశు విక్రయాలు జరిపితే ఎంతటి వారైన ఊరుకునేది లేదు

**ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 9**



నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు విషాదం నింపే విధంగా ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తే ఏ పార్టీ వారైనా ఎవరిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ పట్టణంలో ఓ మహిళ ఆడబిడ్డకు జన్మనివ్వగా చనిపోయింది అంటూ ప్రైవేట్ ఆస్పత్రికి సిబ్బంది ఆడ శిశువును ఇతరు లకు అమ్ముకున్న ఘటనపై ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే బాధ్యులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరిగితే ఏ పార్టీ వారైన ఎంతటి అధికారులు తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.మానవత్వం మంటగలిగే విధంగా వ్యవహరించిన ఆసుపత్రికి సిబ్బంది ప్రవర్తించిన తీరు నాకెంతో బాధ కలిగించిందన్నారు. నవ మాసాలు మోసిన ఆ కన్నతల్లి సంతోషం లేకుండా కన్నీళ్లు మిగిల్చిన వారిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని ఆయన అధికారులకు ఆదేశిం చారు. ఈ ఘటనకు పాల్పడిన బాధ్యులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.

## మిత్రుడి అకాల మరణంతో విషాదం.. కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**వరంగల్ జిల్లా బ్యూరో మే 09,మీడియా టుడే.**



ఖానాపురం మండలంలోని నేతాజీ గురుకుల పాఠశాలలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. రాగంపేట గ్రామానికి చెందిన తమ సహపాఠి వాంకుడోత్ వెంకటేష్ ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.నేతాజీ గురుకులం 2004-05 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి వెంకటేష్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తామంతా సోదరుల్లా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మిత్రుడి మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని, ఆయన కుటుంబానికి భరోసాగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, వార్డు సభ్యుడు గుండ్లపల్లి విజయ్, అడ్వకేట్ కందికట్ల వీరేష్, బానోతు సురేష్, కామిశెట్టి గాంధీ, వీరమల్ల శ్రీనివాస్, మైల ఏకాంబరం, కందుల రమేష్, నల్లగుంట రమేష్ పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, మే 10, 2026

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ మను చౌదరి

**నేటి తో ముగియనున్న ఆన్‌లైన్ గడువు.. వివరాలు గోప్యంగా ఉంటాయని వెల్లడి**

**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 09):**



దేశ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధి మరియు వనరుల సమాన పంపిణీకి జనగణన అత్యంత కీలకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ప్రభుత్వం కల్పించిన 'స్వీయ జనగణన' ప్రక్రియలో జిల్లా ప్రజలందరూ చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 10వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ముగియనున్న నేపథ్యంలో, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి వద్ద నుండే మొబైల్ ఫోన్ ద్వారా https://se.census.gov.in వెబ్‌సైట్ సందర్శించి సులభంగా వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో తమకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చని పేర్కొన్నారు. గత నెల 26న ప్రారంభమైన ఈ ఆన్‌లైన్ స్వీయ గణన ఆదివారంతో ముగియనుందని, అనంతరం మే 11 నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వచ్చి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపడతారని వివరించారు. స్వీయ గణన పూర్తి చేసుకున్న వారికి ఒక ప్రత్యేక 'ఎన్యుమరేషన్ ఐడి' లభిస్తుందని, దీనిని ఎన్యుమరేటర్లకు చూపించడం ద్వారా ఇంటి వద్ద ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసించే వారు కూడా ప్రస్తుతం ఉంటున్న నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఎటువంటి అపోహలు లేకుండా ఖచ్చితమైన వివరాలను అందించి జిల్లా మరియు దేశాభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ మను చౌదరి కోరారు.

## రహేజా విస్టా వద్ద రోడ్డు భద్రత చర్యలకు ఎమ్మెల్యే ఆదేశాలు

**జీబ్రా లైన్లు ఏర్పాటు చేయాలని టీఎస్ఐఐసీకి సూచన**




**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం పారిశ్రామికవాడలోని రహేజా విస్టా అపార్ట్మెంట్స్ వద్ద రహదారి భద్రత సమస్యల పరిష్కారం కోసం అపార్ట్మెంట్ వాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అపార్ట్మెంట్స్‌లో సుమారు 900 కుటుంబాలు నివసిస్తున్నాయని, ప్రధాన రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనాలు అతివేగంగా వెళ్తూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అపార్ట్మెంట్స్‌లోకి వెళ్లే, బయటకు వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.
ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డుపై వెంటనే జీబ్రా లైన్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే టీఎస్ఐఐసీ కమిషనర్ ప్రభాకర్‌కు ఫోన్ చేసి జీబ్రా లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మనోజ్ మనోరంజన్, సాయిజెన్ శేఖర్, బుచ్చన్న, చంద్రశేఖర్, బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భగాయత్ హెచ్ఎండీఏ లేఔట్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటన

**కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని నివాసితులకు హామీ**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఔట్ వెస్ట్ ఫేజ్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విస్తృతంగా పర్యటించారు. పలు అపార్ట్మెంట్లను సందర్శించి నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లేఔట్‌లో రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి సమస్యలను నివాసితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే బయటి ప్రాంతాల నుంచి చెత్త ట్రాక్టర్లు తీసుకువచ్చి రోడ్లపై చెత్త వేయడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డి, శివప్రసాద్, డాక్టర్ రాఘవేందర్, శ్రీరామ్, సందీప్, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికార్జున్, కమల్, మహిపాల్, టీవీఎస్ఎస్ కృష్ణమూర్తి, ఆదిత్య, బాలకృష్ణ, నరోత్తం రెడ్డి, శేషాచారి, కృష్ణ, రాజు, సందీప్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వాసవి మెట్రో పోలీస్ అపార్ట్మెంట్ వాసులు, అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

**18వ వర్ధంతి సందర్భంగా వామపక్ష పార్టీల డిమాండ్**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 09,మీడియా టుడే.**
గీసుగొండ మండలం ఓంకార్‌నగర్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐ(యు) పొలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంసీపీఐ(యు) కార్యదర్శివర్గ సభ్యులు గోన కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై భీమిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితాంతం దళిత, బహుజనుల రాజ్యాధికారం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భూమి, భుక్తి, విముక్తి కోసం ఎర్రజెండా చేతబట్టి రజాకార్లను తరిమికొట్టిన మహనీయ నాయకుడిగా భీమిరెడ్డి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాల ఐక్యత కోసం కూడా ఆయన నిరంతరం కృషి చేశారని, నేటి తరాలు భీమిరెడ్డి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటాలకు కేంద్రబిందువుగా నిలిచిన సూర్యాపేట జిల్లాకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకం సంధ్య, పుల్చేరి సుధాకర్, పెండల మల్లన్న, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెండాల లలిత, మరాటి కుమారి, శాంతమ్మ, రాజవ్వ, మంజుల, లచ్చమ్మ, మాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 9 :**



ఇతర రాష్ట్రాల, జిల్లాల, నుండి వచ్చి పని చేసుకునే కార్మికులు, అధికారులు, ఉద్యోగుల విషయంలో గృహ యజమానులు, వ్యాపార సంస్థలు, కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. కొత్తగా వచ్చిన వారి పూర్తి వివరాలు సేకరించడం ద్వారా భద్రత పరమైన సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ఉపాధి కోసం వచ్చే వ్యక్తుల పేర్లు శాశ్వత చిరునామా, ఆధార్ కార్డులను, మొబైల్ నెంబర్లను కుటుంబ వివరాలు పనిచేసే స్థలం వచ్చిన తేదీ వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసి తమ వద్ద భద్రపరుచుకోవాలని తెలిపారు. అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్ లో కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలు నమోదు చేయించాలని కోరారు. అద్దె ఇళ్లలో నివసించేవారు నిర్మాణ పనుల్లో పనిచేసే కార్మికులు హోటల్లు, లాడ్జిలు, పరిశ్రమలు, ఇతర వ్యాపార సంస్థల్లో పనిచేసే వారి వివరాలను యాజమాన్యాలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన అటువంటి వ్యక్తుల పట్ల వారి ప్రవర్తనలో మార్పులు గమనించిన చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల అప్రమత్తతతోనే నేరాలను అరికట్టడం శాంతి భద్రతలను కాపాడడం సులభమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ అధికారులను సహకరించి సమాజ శ్రేయస్సు, భద్రతకు తోల్పడాలని తెలిపారు.

# ఖమ్మం జిల్లాయాదవులకు నామినేటెడ్ పదవుల విషయంలో అన్యాయం

**ఈ విషయమై ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల్ని కలుస్తాం**

**అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపడతాం**

**పత్రికా విలేకరులసమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ నాయకులు.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ఖమ్మం జిల్లా యాదవులకు నామినేటెడ్ పదవుల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ విషయంపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని, అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపట్టి, యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా, రాష్ట్ర నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు నియామకం జరిగిన తర్వాత బీసీ వర్గాలలో ముఖ్యంగా యాదవులలో తీవ్ర అసంతృప్తి గా ఉన్నది. శనివారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయం లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర ఉద్యోగుల విభాగం సంఘం నాయకులు దుబాకుల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు రాజకీయ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం హయాంలో కనీసం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ ఎంపీ, రెండు ఎమ్మెల్సీలు ఒక మంత్రి పదవి, కార్పొరేషన్ చైర్మన్లు డిసిసిబి చైర్మన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన యాదవులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం జరిగిందని, ఇప్పటివరకు యాదవులకు ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయి నామినేట్ పదవిని ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా కేటాయిస్తారని ఆశించామని, కానీ అంతా ఒకే తాను కు చెందిన ముక్కలనిఅర్థమైందని ,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి, 30 సంవత్సరములకు పైగా రాజకీయాల్లో ఉండి, యాదవులకొరకు , గొర్రెల సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ జడ్పీటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ 2023 లో జరిగిన ఎన్నికల లో



జిల్లా మొత్తం పర్యటించి యాదవుల ప్రజా సమావేశాలు నిర్వహించి, యాదవులను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్ళించటానికి ఎంతో ప్రయత్నం చేశారని, ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు 57 రోజులు జైలు జీవితం కూడా గడిపారని,ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ పరంగా ఎంతో నష్ట పోవడం జరిగిందని ఈ విషయం జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలుసని, పేర్కొన్నారు. మా యాదవులకు ఇలాంటి అన్యాయం జరిగితే సహించబోమని, కేవలం రాజకీయ స్వార్థం కోసం, ఓట్ల కోసం మల్లి బాబు యాదవ్ ను, యాదవ సంఘం నాయకులను ఉపయోగించుకున్నారని, ఈ విషయమై ముగ్గురు మంత్రులను కలిసి విన్నవిస్తామని, అవసరమైతే జిల్లాలోని యాదవులంతా ఏకమయ్యి ఆందోళన కార్యక్రమం కూడా చేపడతామని హెచ్చరించారు. వీళ్లు గొర్రెలు కాచుకునే వాళ్లు కదా, అని చులకనగా చూడవద్దని , సాధ్యమైనంత త్వరలో ఈ సమస్య ను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలు కనక బండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న తెల్లబోయిన రమణ తోడేటి లింగరాజు, పొదిల భూపతి వాకదానివల రాజు రాగం బాబురావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్పీ రోహిత్ రాజు

**నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలి.**

**సీసీ కెమెరాలు, అతిథుల వివరాల నమోదు, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరి.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే9(మీడియా టుడే):**
కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో జిల్లాలోని లాడ్జిల యజమా నులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అవగాహన సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణలో లాడ్జిల యాజమాన్యాలు పోలీసులకు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకూడదని సూచించారు. ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు. ప్రతి అతిథి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఎదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ ఒ డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి. లాడ్జీలో చేరే వారి పేరు,పూర్తి చిరునామా,ఫోన్ నంబర్,వచ్చి వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో నమోదు చేయాలి. గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు. రిసెప్షన్ వద్ద వారి వివరములు,ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత వంపాలి. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే,వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా రూపంలో పోలీసులకు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము,గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి. లాడ్జీలలో ఎంట్రన్స్, రిసెప్షన్, కారిడార్లు, బయట రోడ్డు కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కనీసం 30 రోజుల ఫుటేజ్ భద్రపరచాలని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు, లగేజీ, అసాంఘిక కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించడంతో పాటు అత్యవసర అలారం వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ,ఎస్పై నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలి. పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుందని హెచ్చరించారు.

## గణేష్‌నగర్ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి

**బస్‌స్టాప్ మార్పు, అక్రమ పార్కింగ్‌పై నివాసుల వినతి**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**



రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్‌స్టాప్ మార్పు, హైదరాబాద్ మండీహౌస్ తరలింపు, హైటెన్షన్ లైన్లు, అక్రమ పార్కింగ్, ప్రమాదకరంగా ఉన్న బదాం చెట్టు తొలగింపు వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వర్ రావు, కాలనీ ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్థిక సహాయం

**-దేవరకద్ర, శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్. మే09(మీడియా టుడే):**



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి కొత్తకోట గ్రామానికి చెందిన పరమేష్ కోయిలకొండ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను పదవ తరగతి పూర్తి చేశారు. లాక్రోస్ అసోసియేషన్ తెలంగాణ తరపున ఫెడరేషన్ కప్ పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్రం అసోసియేషన్ కార్యదర్శి భాను ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 10నుంచి 12వరకు హిమాచల్ ప్రదేశ్ లోని సర్దార్ నగర్ లో నిర్వహించే లాక్రోస్ మూడవ ఫెడరేషన్ కప్ పోటీలకు పాల్గొనడం కోసం తన కుటుంబం పరిస్థితి బాగాలేనందున ప్రయాణం ఖర్చు లు నిమిత్తం ప్రొవైడ్ చేయలేని కుటుంబ పరిస్థితిని చూసి వెంటనే స్పందించిన చేయలేకపోయినటువంటి పరమేష్ కు కొత్తకోట రెండవ వార్డు కౌన్సిలర్ నబీ కల్పించుకుని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో సానుకూలంగా స్పందించి వారు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామ దాతలు పల్లవి కృష్ణారెడ్డి వెయ్యి రూపాయలు మున్సిపల్ వైస్ చైర్మన్ వెయ్యి రూపాయలు. రెండవ వార్డ్ కౌన్సిలర్ కరాటే అబ్దుల్ నబీ రెండు వెయ్యి రూపాయలు ఆర్థిక అందించారు. సహాయం అందించి నా విజయంలో సగభాగమైన దాతలకు నేను రుణపడి ఉంటారని క్రీడాకారులు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారము కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సాగునీరు సమర్థవంతంగా అందించేందుకు గేట్ల నిర్వహణ, ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు చేపట్టడం జరిగింది.అలాగే కాలువల పూడికతీత, కంప చెట్లు మరియు జమ్ము తొలగింపు పనులు నిర్వహించి నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించే చర్యలు తీసుకున్నారు. చెరువు కట్టలపై పెరిగిన కంప చెట్లను తొలగించి చెరువుల భద్రత మరియు నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు.అంతకు ముందుగా ఆయకట్ట సమీపంలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి అమ్మవారిని వెంకటాపూర్ సర్పంచ్ గోస్కే సురేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారీ సుందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,గ్రామ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ పురె సాయిలు,గంగయ్య మాజీ సర్పంచ్,ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జంగంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్‌పై దాడి..

## అనంతసాగర్ ఘటన మరువకముందే మరో వివాదం!

**జగదేవ్ పూర్ మే 09 ( మీడియా టుడే )**




జగదేవ్ పూర్ మండలంలో వరుసగా చోటుచేసుకుంటున్న దాడులు జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. మొదట అనంతసాగర్ గ్రామంలో ఒక ఘటన జరిగి జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, ఆ వేడి తగ్గకముందే జంగంరెడ్డిపల్లిలో మాజీ దళిత సర్పంచ్‌పై కులం పేరుతో దాడి జరగడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.జంగంరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్ మరియు అతని బంధువులు మార్కుక్ దేవదానం, మధుపై శనివారం గ్రామస్తుల సమక్షంలోనే అమానుషంగా దాడి జరిగింది. గ్రామంలోని ఒక చిన్న పంచాయతీ విషయంపై చర్చ జరుగుతుండగా, నిందితులు బోయిని పోచయ్య, బోయిని భాస్కర్, రుద్రారం గణేష్‌లు ఒక్కసారిగా రెచ్చిపోయి కుమార్‌ను కులం పేరుతో దూషిస్తూ, అందరూ చూస్తుండగానే చెప్పుతో కొట్టి తీవ్రంగా అవమానించారు. ఈ అమానుష ఘటనపై బాధితులు జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేస్తూ, నిందితులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. వరుస ఘటనల నేపథ్యంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బాధితులు హెచ్చరించారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**ప్రభుత్వం రైతు పక్షపాతి**

**ఏసీ గదుల్లో కూర్చుంటే పనులు కావు ఫీల్డ్ మీద వెళ్లి స్వయంగా పర్యవేక్షించాలి**

**మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే) మే 9

మెదక్ కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో శనివారం నాడు అదనపు కలెక్టర్ నగేష్,వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మాట్లాడుతూ... ధాన్యం చివరి గింజలకు కొనాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఆలస్యం అవుతుందని, రైస్ మిల్లులో హమాలీల సమస్యను పరిష్కరించుకోవాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారు తెలుపాలని సివిల్ సప్లై అధికారులపై ఆగ్రహించారు. రైతులు ధాన్యం తరలింపు పై రోడ్లపైకి వచ్చిన సంఘటన, ధర్నాలు చేసిన విధానం, రైతు పెట్రోల్ బాటిల్ తో రోడ్ల పైకి వచ్చారు ఇలాంటి సంఘటనకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలన్నారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు సమస్యలపై తప్పకుండా గళం ఎత్తుతామన్నారు. ముఖ్యమంత్రి ,మంత్రులు 24 గంటలు రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు వివరించారు. తాను ప్రజలు ఎన్నుకుంటే వచ్చానని వారికోసం ఎవరినైనా ప్రశ్నిస్తానన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ సజావుగా నిర్వహిస్తామని, హమాలీల సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. నాలుగైదు రోజుల్లో మరింత స్పీడ్ అప్ చేసి రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 14వ వార్డులో ఉచిత యోగా శిక్షణ శిబిరం

**కౌన్సిలర్ గుంటుక లక్ష్మీ శ్రీనివాస్ ముదిరాజ్**

**గజ్వేల్ మే 9 (మీడియా టుడే)**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో కౌన్సిలర్ గుంటుక లక్ష్మీ శ్రీనివాస ముదిరాజ్ సహకారంతో పతంజలి యోగ శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఇట్టి అవకాశాన్ని వార్డులోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. నిత్యజీవితంలో అనేక ఆరోగ్య సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. యోగ నేర్చుకోవడం ద్వారా తమ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని అన్నారు .యోగ అన్ని వయసుల వారు నేర్చుకోవడానికి వీలుగా ఉంటుందని అన్నారు. సదవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని వారు ఆకాంక్షించారు.

## వైభవంగా వివాహ వేడుక నూతన వధూవరులను ఆశీర్వదించిన పాత్రికేయులు



**మీడియా టుడే గరిడేపల్లి మే9**

గరిడేపల్లి మండల ఎం ఈ ఓ,పానుగోతు చత్రునాయక్ కూతురు వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి గరిడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడుగుంట్ల బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శి పెండెం సుందరయ్య గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే మండల రిపోర్టర్లు కొంపల్లి కృష్ణారావు, సైదిరెడ్డి, లక్ష్మారెడ్డి, కోట వీరస్వామి, అబ్దుల్ రహీం తదితరులు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా గరిడేపల్లి టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య కూడా హాజరై శత్రు నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, వివాహ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. నూతన దంపతులు సుఖ సంతోషాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు.

## క్షయ నివారణకు అందరు కృషి చేయాలి



**రాయికల్-మీడియా టుడే-మే 9:**

క్షయ నివారణకు అందరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామ శివారులోని ఇటుక బట్టి, కోళ్ళఫాంలో పనిచేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం, దగ్గు, బరువు తగ్గడం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలనీ సూచించారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాక్రోస్ ఫెడరేషన్ కప్ పోటీలో జిల్లా వాసులు

మహబూబ్‌నగర్. మే. 09(మీడియా టుడే):- ఉమ్మడి మహబూబ్‌నగర్ కు చెందిన వనపర్తి





జిల్లా పరిధిలోని క్రీడాకారులు హిమాచల్ ప్రదేశ్ లో నిర్వహించే ఫెడరేషన్ కప్ పోటీల్లో పాల్గొంటున్నట్లు మహబూబ్‌నగర్ సెక్రటరీ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతూ ఒలంపిక్ క్రీడా అయిన లాక్రోస్ క్రీడను ఆదరిస్తూ నేడు హిమాచల్ ప్రదేశ్ లోని సదర్ నగర్ లొ నిర్వహించే ఫెడరేషన్ కప్పుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రామ్ చరణ్, పరమేష్ లు క్రీడాకారులు లాక్రోస్ క్రీడాకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే క్రీడల్లో పాల్గొంటున్నారు తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రాయికల్-మీడియా టుడే-మే 9:**



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం ఆల్యానాయక్ తండా గ్రామానికి చెందిన లావుడ్యా కైక తార్య నాయక్ దంపతుల ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే శనివారం ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సంతోష్, ఉపసర్పంచ్ గణేష్, ఎంపీఓ సుష్మ , ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మాజీ ఎంపిపి లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, పిఎస్సిఎస్ చైర్మన్ ఎనుగు మల్లారెడ్డి, నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, ఎంఏ ముఖీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ఉచిత యోగ ఆరోగ్య శిక్షణ తరగతులు

**మందమర్రి / మీడియా టుడే మే 09, 2026:**



మందమర్రి సింగరేణి గ్రౌండ్లో సీనియర్ సిటిజన్లకు ఈనెల 11వ తేదీ నుండి ఆగస్టు 10వ తేదీ వరకు ఉచిత యోగ మరియు ఆరోగ్య శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపెడి రాజలింగు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సోమవారం 11 తేదీ నుండి ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు ఉచిత యోగ ఆరోగ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అందరూ పాల్గొనాలని తెలిపారు. ప్రతిరోజు అందరూ యోగ చేయడం ద్వారా శ్వాస గుండె వ్యాధులు బిపి షుగర్లు, మోకాళ్ల నొప్పులు పెరాల్సిస్ లాంటి అన్ని రకాల ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చని ఆయన అన్నారు. మందమర్రి ప్రజలందరూ ఆరోగ్యం పై అవగాహన చైతన్యం పెంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో యోగా టీచర్లు కొంపెల్లి రమేష్ బర్ల సదానందం రిటైర్డ్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సంపత్ గుండెబోయిన సారయ్య యోగా హాల్ సీనియర్ సభ్యులు గంప అనిల్ శ్రీనివాస్ సూర్య నమస్కారాల గిన్నిస్ రికార్డు మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
ఆదివారం, మే 10, 2026

# వెంకట్ రెడ్డి నగర్ సమస్యల పరిష్కారానికి అరుణ్ పటేల్ చొరవ

**నాలా, రోడ్లు, తాగునీటి సమస్యలపై అధికారులతో సమీక్ష**

**ఉప్పల్, మే 9 (మీడియా టుడే ప్రతినిధి):**



వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్, తూర్పు శ్రీనివాసపురం, రామశంకర్ నగర్ ప్రాంతాల్లో నెలకొన్న నాలా, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ సమస్యలపై ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ స్పందించారు. ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీలో పర్యటించిన అరుణ్ పటేల్, పెండింగ్‌లో ఉన్న నాలా, పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శ్వేత, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ తిరుపతి, రంజిత్ రెడ్డి, జలేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం




**రాయికల్-మీడియా టుడే-మే 9:**

రాయికల్ పట్టణంలో 11కేవీ విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు కార్యక్రమం దృష్ట్యా ఆదివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

# సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ జన ఆగ్రహ సభను విజయవంతం చేయాలి

**చిలుకూరు :-ఏప్రిల్ 9(మీడియా టుడే )**



బేతవోలు గ్రామం లో జరిగిన బీజేపీ సమావేశం లో రేపు జరగబోయే పరేడ్ గ్రౌండ్స్ సికింద్రాబాద్ జన ఆగ్రహ సభకి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలి అని చిలుకూరు మండల కాషాయా సేనాధిపతి పారెల్లి మహేష్ మాట్లాడుతూ తెలియపరిచారు. రేపు జరగబోయే ఛలో పరేడ్ గ్రౌండ్ నినాద సభకి విశ్వ గురువు ప్రధాని నరేంద్ర మోడీ రాకతో తెలంగాణ రాష్ట్రానికి పదివేల కోట్ల నిధులు మంజూరు మరియు మహిళా రిజర్వేషన్ బిల్లును మహిళా వ్యతిరేక పార్టీలకు ఈ సభ ద్వారా మహిళలు ఎంత ఆవేశంతో ఉన్నారన్నది అర్థమవుతుందని తెలిపారు చిలుకూరు మండలం నుండి ,10 బస్సులలో అభిమానులు మరియు మహిళలు స్వచ్ఛందంగా సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సభకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని యువకులు,పురుషులుకు 15లారీలు ఏర్పాటు చేశారు చిలుకూరు మండలం నుండి మోడీ సభను విజవంతం చేయడం కోసం అధిక సంఖ్యలో తరలి వస్తారు అని తెలుపరుస్తూన్న మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తిపిరిశెట్టి బసవయ్య, జిల్లా కౌన్సిల్ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, బత్తిని శ్రీనివాస్, , బేతవోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# స్వీయ జనగణనకు రేపే చివరి అవకాశం

**ములుగు, మే09( మీడియా టుడే)**



జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన (ూవశ్రీట-జుఅబఎవతీఝఅశీఅ) చేసుకునేందుకు ఆదివారం, మే 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియకు కేవలం ఒక్క రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్నందున, జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.వివరాలు నమోదు చేయడం ఎలాప్రజలు తమ ఇంటి వద్ద నుండే **https://se.census.gov.in** అనే వెబ్‌సైట్ ద్వారా సులభంగా వివరాలను నమోదు చేసుకోవచ్చు.మొబైల్ ఫోన్ ద్వారా కూడా మీకు నచ్చిన భాషను ఎంచుకుని ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.నమోదు పూర్తయిన తర్వాత మీకు ఒక ఎన్యుమరేషన్ ఐడి వస్తుంది.ముఖ్య గమనికలు:ఇంటింటి సర్వే: మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు నేరుగా మీ ఇంటికి వచ్చి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపడతారు. ఆ సమయంలో మీ వద్ద ఉన్న ఎన్యుమరేషన్ ఐడిని చూపిస్తే పని త్వరగా పూర్తవుతుంది.అద్దెకు ఉండేవారు: అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలను నమోదు చేసుకోవచ్చు.గోప్యత: మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంది. ఇది కేవలం జనాభా లెక్కల కోసం, దేశ ప్రణాళిక మరియు భవిష్యత్తు అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది."దేశాభివృద్ధిలో జనగణన అత్యంత కీలకం. కాబట్టి, ములుగు జిల్లాలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి" అని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

# ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

## దోసపాటి గోపాల్ పిలుపు

**మునగాల మే 9 (మీడియా టుడే)–:**





మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో యశోద హాస్పిటల్ మరియు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే లైన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ పిలుపు నిచ్చారు శనివారం కొక్కరేణి గ్రామంలో ములకలపల్లి కుమారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎం కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ యుగంలో వైద్యం పేదలకు మరింత దూరం అయిందని ఇలాంటి వైద్య క్యాంపులను పేద ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు పేద ప్రజలకు చిన్నచిన్న జబ్బులకు కూడా వైద్యం అందటలేదని ప్రభుత్వ వైద్యం బలోపితం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు గ్రామాల్లో ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు కొక్కిరేణి లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో కంటి గుండె ఆర్తో స్త్రీల వైద్య నిపుణులు పాల్గొని సుమారు 500 మందికి మెడికల్ చెక్ అప్ నిర్వహించడం అభినందనీయం ఆయన అన్నారు ఇలాంటి మెడికల్ క్యాంపులకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు ఈ క్యాంపులో గుర్తించిన కంటి పరీక్షలకు సూర్యాపేట లైన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం కె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాసరావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి గ్రామ సర్పంచ్ దాసరి శీను మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు దిరావత్ రవి కెవిపి జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు మిట్ట కడుపుల ముత్యాలు పుట్టెపు సైదులు ఎస్కే సైదా కలకోవ సర్పంచ్ వెంకటాద్రి ఎం కె ఆర్ ఫౌండేషన్ సెక్రటరీ ములకలపల్లి కార్తీక్ ఇంటూరు హుస్సేన్ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం నందిగామ పెదరాములు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి ములకలపల్లి నాగరాజు వసంత్ నవీన్ పుట్టెపు గోపి విజయ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై దృష్టి సారించాలి**

**విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా మే 09 (మీడియా టుడే)**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ సూచించారు. ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు వీసీ లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సి పి ఓ ప్రకాష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని, జిల్లా మేనేజర్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఎస్ కృష్ణవేణి, డి ఏ ఓ సురేష్ కుమార్, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రజా దర్బార్ కార్యక్రమంలో నమోదయ్యే ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రజల వద్దకు అధికారులను పంపించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం పేరుతో ముఖ్య శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాదర్బార్ లో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 గ్రామాలను చేర్చి ప్రజా సమస్యలపై దరఖాస్తులను స్వయంగాస్వీకరిస్తున్నామని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించగల దరఖాస్తులను స్పాట్‌లోనే పరిష్కరిస్తూ, మరికొన్ని దరఖాస్తులను వారం రోజుల్లో, ఇంకొన్నింటిని నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రతి దరఖాస్తు మూడు నెలల్లోపు పరిష్కారమయ్యేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఫించన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయని తెలిపారు.గత పదేళ్ల పాలనలో పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కూడా గత ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం లబ్ధిదారుల మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా నిధులు జమ అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, అందువల్ల ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం మే నెలాఖరు నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే సర్వే నంబర్‌లో కొంత భూమిని వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసినా, మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే భూ భారతిని తీసుకొచ్చామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు భరోసా కలిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబా లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. గత పాలకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టారని, కానీ తమ ప్రభుత్వం రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా కల్పించారు.గతంలో పంట కొనుగోళు చేయని ప్రతిపక్ష నాయకులు నేడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసింది గత ప్రభుత్వమనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులను ప్రజల మధ్యకు తీసుకువచ్చి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారంపై నివేదికలు కూడా సమర్పిస్తున్నామని చెప్పారు.లబ్ధిదారులు సుకన్య, ప్రియాంక లు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపులు పూర్తవుతున్నాయని, ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ మల్లిక మహిళా సంఘానికి 63 వేల వడ్డీ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నా యనీ ప్రియాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఇవిధ గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి**



**మర్కుక్ మే 9 (మీడియా టుడే)** హైదరాబాద్లోని పెరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దామనీ మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయి రెడ్డి రామిరెడ్డి అన్నారు. తెలంగాణకు ఏమి ఇస్తలేరు అన్న కాంగ్రెస్ మాటలకు అర్థం లేదు తెలంగాణకు దాదాపుగా పదివేల కోట్ల రూపాయలు పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయి. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రపంచ స్థాయి నేత నరేంద్ర మోడీ రాక రాష్ట్ర ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని ఈ సభ ద్వారా ప్రజల నరేంద్ర మోడీ ఇచ్చే సందేశం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తుందని అన్నారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని కోరారు.

## ఆటో డ్రైవర్లకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి: వేముల మారయ్య

**నాచారంలో టీవీకే విజయ్ చిత్రపటానికి ఆటో కార్మికుల పాలాభిషేకం**



**ఉప్పల్, మే 9 (మీడియా టుడే ప్రతినిధి):** తమిళనాడులో టీవీకే తరఫున ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించినందుకు గాను టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ చిత్రపటానికి నాచారంలో ఆటో కార్మికులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో నాచారం వైజయంతి ఆటో స్టాండ్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగు వర్గాల కార్మికులు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు వారి పక్షాన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా అవకాశాలు ఇవ్వాలని రాజకీయ పార్టీలను కోరారు. తమిళనాడులో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి భారీ మెజార్టీతో గెలిపించుకున్నందుకు టీవీకే అధ్యక్షుడు విజయ్‌ను ఆటో కార్మికులు అభినందించారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా రాజకీయ పార్టీలు ఆటో డ్రైవర్లకు టికెట్లు ఇచ్చి గెలిపించాలని కోరారు.

## జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 9 :** భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి దంపతులకు బీరంగూడ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి శాలు వాతో సన్మానించారు. ఆయుఆరోగ్యాలతో నిండు నూరేళ్లు భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. జిన్నారం మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. మున్సిపాలిటీ ప్రజల ఆశీస్సులు ప్రతాప్ రెడ్డి పై ఉన్నాయన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



**రాయికల్-మీడియా టుడే-మే 9:** రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 16 విభాగంలో హర్షవర్ధన్ లాంగ్ జంప్ లో, రిషి కుమార్...నవదీప్ జావెలిన్ త్రో లో, అండర్ 18విభాగంలో విశ్వేష్ లాంగ్ జంప్‌లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్, పిడీ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. వీరు ఇటీవల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభా కనబరిచి ఈ నెల 10న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## చెరువుల మట్టిపై మాఫియా కన్ను..!

**శిఖర్‌ఖానాలో అక్రమ మట్టి దందా జోరు**

**దళారులకు మూడు పూలు ఆరు కాయలు**

**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**

నారాయణఖేడ్, మే 9:
నాగల్‌గిద్ద మండలంలోని శిఖర్‌ఖానా గ్రామంలో చెరువుల నుంచి అక్రమంగా మట్టి తరలింపు యథేచ్ఛగా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువుల మట్టిని అక్రమార్కులు భారీగా తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటుండగా, దీనికి కొంతమంది దళారులు తోడై వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా మార్చుకున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొంతమంది అధికారులకు ముడుపులు అందుతున్నందునే అక్రమ మట్టి దందాపై చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై స్పందన కోసం తహసీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన అందుబాటులోకి రాలేదని తెలిపారు. చెరువుల పరిరక్షణను పక్కనబెట్టి అక్రమంగా మట్టిని తరలించడం వల్ల భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ మట్టి తరలింపుపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు రాజ్య స్థాపన

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ - రైతు సంక్షేమ పథకాలపై అవగాహన**

**- భూసార పరీక్షలు, ఆధునిక సాగుతో రైతును బలోపేతం చేయడమే లక్ష్యం**









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే9(మీడియా టుడే):** కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేట మండలం అచ్చితాపురం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల్లో పాల్గొన్న ఆయన రైతు సంక్షేమంపై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను వెల్లడించారు.రైతు సంక్షేమం కోసం రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా వంటి పథకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు.రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం "భూభారతి" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రైతు వారోత్సవాల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా రైతుల ముంగిటకే తీసుకెళ్తున్నామని తెలిపారు.వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి, నేల స్వభావానికి అనుగుణంగా ఎరువుల వినియోగం, లాభదాయక పంటల సాగుపై రైతులకు సూచనలు అందిస్తున్నారని చెప్పారు.రైతును కేవలం సాగుదారుడిగా కాకుండా ఆధునిక వ్యవసాయ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు.వ్యవసాయ అధికారులు నేరుగా పొలాల్లోకి వెళ్లి భూసార పరీక్షలు నిర్వహించి, నేల స్వభావాన్ని బట్టి ఎరువుల వాడకం,లాభదాయకమైన పంటల సాగుపై రైతులకు దిశానిర్దేశం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, భూమికి సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ, ఆధునిక యంత్ర పరికరాల వాడకంపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.ప్రభుత్వం మరియు రైతుల మధ్య వారధిగా నిలుస్తున్న ఈ వారోత్సవాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి బాటలు వేస్తున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 9, 2026:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఐ కె పి సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు, హమాలీ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి నాణ్యత, తేమ శాతం, రైతులకు టోకెన్ అందించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి కొనుగోలు ప్రక్రియ అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, జిల్లాలో చేపట్టిన వారి ధాన్యం సాగులో దాదాపు 65 శాతం మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీలను రోజుకు కనీసం 10 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని, జైపూర్ లోని సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో 11 మెట్రిక్ టన్నుల నుండి 12 మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తడవకుండా రైతుల సంక్షేమం లో భాగంగా గోదాములలో నిలువ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో గోదాములు పూర్తిగా నిండిన అనంతరం అవసరం మేరకు నూతన గోదాములు గుర్తించి నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. దండేపల్లి లో దాదాపు 40 వేల ఎకరాలు, లక్షెట్టిపేట మండలంలో దాదాపు 28 వేల ఎకరాలు, హాజీపూర్ లో 6 వేల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, ఈ ప్రకారంగా వచ్చే ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, లారీలు, హమాలీల లభ్యత పరిశీలించుకుని అవసరం మేరకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖ పూర్తి స్థాయి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి : కలెక్టర్ అంకిత్

**ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే9(మీడియా టుడే):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు గడువు తక్కువగా ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులంతా స్వీయ గణన పూర్తి చేయాలని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే విద్యా వారోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.ఐడీఓసీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు.విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్ పాల్గొన్నారు.

# చెరువులను పరిరక్షించుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 9

చెరువులను పరిరక్షించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. శనివారం మెదక్ మండలంలోని కోముటూరు చెరువు కట్టపై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువుల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కార్యక్రమం ద్వారా చెరువుల పరిరక్షణ, పూడిక తీత, ముల్లా చెట్ల పొదల తొలగింపు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చెరువు బాగుంటేనే ఊరు బాగుంటుందని, చెరువు ద్వారా పంటలు పండి గ్రామాలు ఆభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. చెరువులను కాపాడుకొని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు అన్నారు. చెరువులను అక్రమాల నుండి, కాలుష్యం నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసుల రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నారాయణఖేడ్, మే 9:**



వీఆర్ఏ జేఏసీ కన్వీనర్ వంగూరి రాములు ఆధ్వర్యంలో శనివారం వీఆర్ఏ వారసుల రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వీఆర్ఏలు 80 రోజుల పాటు నిర్వహించిన సుదీర్ఘ సమ్మె ఫలితంగా ప్రభుత్వం జీవో నెంబర్ 81, 85లను జారీ చేసి 20,555 మంది వీఆర్ఏలకు న్యాయం చేసినట్లు తెలిపారు.అందులో 16,758 మందికి ప్రమోషన్ల ద్వారా వివిధ శాఖల్లో ఉద్యోగాలు కల్పించినప్పటికీ, ఇంకా 3,797 మంది వీఆర్ఏలు పెండింగ్‌లో ఉన్నారని పేర్కొన్నారు. మిగిలిన వీఆర్ఏలకు కూడా త్వరితగతిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నూతన రాష్ట్ర కమిటీ పని చేస్తుందని వెల్లడించారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులు:అధ్యక్షుడు –రాజశేఖర్ ఉపాధ్యక్షుడు –భరత్ కుమార్ జనరల్ సెక్రటరీ –శివ కోశాధికారి –నర్సింలు కన్వీనర్ –శ్రీశైలం కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మరియు వీఆర్ఏ వారసులు పాల్గొన్నారు.

# గుర్రాలబావి గ్రామంలో తీరిన నీటి కష్టాలు

**సోలార్ బోరు పంపును ప్రారంభించిన సి.ఐ. శ్రీనివాస్, గుడ్ల దేవేందర్**



**(ఏటూరునాగారం)మే 09(మీడియా టుడే)**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం గుర్రాలబావి గ్రామస్తుల ఏళ్ల నాటి తాగునీటి కష్టాలకు తెరపడింది. రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కొత్త సోలార్ పంపు సెట్ బోరును శనివారం ఏటూరునాగారం సి.ఐ. శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ గారు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారుమంత్రి సీతక్క సత్వర స్పందన: గ్రామంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిపై గ్రామస్తులు, స్థానిక నాయకులు చేసిన విన్నపానికి మంత్రి సీతక్క తక్షణమే స్పందించారు. అధికారులను ఆదేశించి యుద్ధప్రాతిపదికన సోలార్ బోరు బావిని ఏర్పాటు చేయించారు.గ్రామస్తుల హర్షం: బోర్ వేయగా పుష్కలంగా నీరు పడటంతో గ్రామస్తుల దాహార్తి తీరింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో మా గ్రామానికి కంటైనర్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యా సమస్యను తీర్చారు, ఇప్పుడు సోలార్ బోరుతో నీటి సమస్యను పరిష్కరించారు. మంత్రి గారికి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వ లక్ష్యం: గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో సర్పంచులు దేవులపల్లి విజయ్ కుమార్, పలక చిన్నన్న, అట్టం రాంబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, సోదారి హరీష్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు



# కాటావేసిన మొక్కజొన్న బస్తాలనువెంటనే ఎగుమతి చేయాలని

**రైతుల నిరసన సిపిఐఎం టీఆర్ఎస్ నాయకులమద్దతు**

**నేలకొండపల్లి మే9 మీడియా టుడే**

నేలకొండపల్లి మండలంలోని మోటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో 20 రోజుల క్రితం కాంటావేసిన బస్తాలను నిర్వాహకులు ఎగుమతి చేయకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు టెంటువేసి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక సిపిఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం, టిఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని రైతుల నిరసనకు సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అధికారులు నిర్వాహకులు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. రెండవ శనివారం సెలవు దినం కావడం అధికారులు లేకపోవడంతో తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) నాయకులు స్థానిక తహసిల్దార్, ఎస్ఐలను ఫోన్లో సంప్రదించారు. స్పందించిన అధికారులు పై అధికారులతో మాట్లాడి కాంటవేసిన బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని గోదాములకు తరలిస్తామని 30 వేల గన్ని సంచులను కూడా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములును సంప్రదించగా మార్కెట్ కార్యాలయంలో ఉన్న గోదాములను



ఖాళీ చేస్తున్నామని కాంటావేసిన బస్తాలను షెడ్లలోనికి కూడా తరలించి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఇంటూరి అశోక్, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగారావు, వీరబాబు, స్వామి, బ్రహ్మం, లక్ష్మీ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు,చిన్న డబ్బా కొట్టు వ్యాపారులకు అండగా నిలబడాలి

**అని చిలుకూరు సర్పంచ్ కొల్లు.పుల్లమ్మ నాగయ్య ని కోరుకుంటున్న చిరు వ్యాపారస్తులు**

**చిలుకూరు :- ఏప్రిల్ 9 (మీడియా టుడే )**

చిలుకూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకొని డ్రైనేజీ కాలువను నిర్మాణం చేయుటకు పనులు ప్రారంభించారు ఆ కాలువను అనుకొని ఉన్న కొంచం స్థలాలలో చిన్న డబ్బా కోట్టు లు పెట్టుకొని రోజువారి పని చేసుకుంటూ స్వయం ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నటువంటి చిరు వ్యాపారులందరూ డ్రైనేజీ పనులు పూర్తయ్యేంతవరకు మా షాపులు తొలగిస్తాము ఆ నిర్మాణం పూర్తయ్యాక యధా స్థానంలో మా డబ్బా కొట్లని



పెట్టుకొనుటకు అనుమతి ఇవ్వాలని చిలుకూరు మండల సర్పంచ్ కొల్లుపుల్లమ్మ నాగయ్య లకు వినతి పత్రం అందించడం జరిగింది . మా కొట్లను పూర్తిగా తొలగించి మా ఉపాధి మీద దెబ్బ కొట్టొద్దని వాళ్లు ప్రాధేయపడ్డారు మేము పాఠశాలకు కానీ ప్రభుత్వ డ్రైనేజీ పనులకు గాని ఎటువంటి ఆటంకం కలిగించకుండా సహకరిస్తామని చిరు వ్యాపారులు తెలియపరిచారు చిలుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం మా విన్నపాన్ని స్వీకరిరించి మా షాపులని యధా స్థానంలో నిర్మించుకొనుట కొరకు అవకాశం కల్పించామని కోరుకున్నారు

# "హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం

# ఆధునీకరణ,నగరీకరణ చేయడం : సీఎం రేవంత్ రెడ్డి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 09:**



ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ (జఖ=జు) మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఆధునీకరణ, నగరీకరణతో సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి గారు సమావేశంలో సవివరంగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాటు ఇతర సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గారు చెబుతూ, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు."హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. కీలకమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల వంటి మూడు విధానాల్లో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను కల్పించే విధానాన్ని ఎంచుకున్నాం.ట్రాఫిక్ నియంత్రణ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం" అని వివరించారు."తెలంగాణ రాష్ట్రాన్ని **CURE, PURE, RARE** విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పెరి అర్బన్ రీజియన్ ఎకానమి ప్రాంతాన్ని ప్రధానంగా మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించాం.ఆ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా వ్యవసాయం, దానిక అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశాం" అని చెప్పారు."రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానించబోతున్నాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నాం. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను సమావేశంలో ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాండింగ్ కమిటీకి వివరించారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రి గారిని అభినందించింది. దీంతో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిటీ ప్రశంసించింది. అంతకుముందు సమావేశం ప్రారంభంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను ముఖ్యమంత్రి గారు సత్కరించారు.తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

# టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కరీంనగర్ బంద్ పాక్షికం, ప్రశాంతం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 09 :**



కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ శనివారం చేపట్టిన బంద్ పాక్షికంగా ముగిసింది. ఎమ్మెల్యే ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను పోలీసులు అరెస్ట్ చేసి సిటిసి కి తరలించగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసనలతో హోరెత్తించారు. కోర్టు చౌరస్తా వద్ద టిఆర్ఎస్ శ్రేణులు కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు . ఈ సందర్భంగా కార్యకర్తలకు పోలీసులకు తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది . పోలీసులు బి ఆర్ ఎస్ నేతలను అదుపులోకి తీసు కొన్నారు. మధ్యాహ్నం తర్వాత టవర్ సర్కిల్ వద్ద పాక్షికంగా బంద్ పాటించిన దుకాణాలు పూర్తిగా తెరుచుకోగా బంద్ ప్రశాంతంగా ముగిసింది.

**బి ఆర్ ఎస్ పార్టీ తలపెట్టిన బంద్ అట్టర్ ప్లాప్ : గంగా డి కృష్ణారెడ్డి**

బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన కరీంనగర్ బంద్ అట్టర్ ప్లాప్ అయిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు . శనివారం నగరంలో పర్యటించి న కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు , ప్రజలు బందును ఏ మాత్రం పట్టించుకోలేదని తెలిపారు . బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోటి దురుసుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతోనే గొడవ జరిగిందని ఈ వివాదానికి మూలకారకుడు కేటీఆర్ అని ఆయన ఆరోపించారు.

## శ్రీ సోమేశ్వరం ఆలయానికి ఏసీని బహూకరించిన భక్తుడు

**జనగామ జిల్లా మీడియా టుడే మే 09:**




పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తుడు ఏసీ ని సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న శనివారంరోజు ఒక ప్రకటనలో తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రం చెందిన వలబోజు ఉపేంద్ర చారి-అరుణ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగారూ. 50 వేల విలువైన ఏసీ ని దేవాలయంలోని చండీక అమ్మవారి ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహస్య భేటీ

**త్వరలో కార్యచరణ ప్రకటిస్తున్నట్లు సమాచారం**

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 09 : మండలం లోని ఓ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల రహస్యభేటీ.. త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లుగుస గుసలు వినిపిస్తున్నాయి ఇల్లంతకుంట కాంగ్రెస్‌లో కలకలం.. .! సీనియర్ నేతల రహస్య భేటీ.. “జెండా మోసిన వాళ్లు జీరోలు .. జంపింగ్ జపాంగ్‌లు హీరోలా ” అంటూ ఆగ్రహం. వ్యక్తం చేస్తున్నారు ఇల్లంతకుంట మండలం లోని ఓ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు రహస్యంగా సమావేశమై పార్టీ కోసం ఏండ్ల తరబడి కష్టపడ్డ తమలాంటి వారిని పక్కనపెట్టి.. ఎన్నికల ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు, ప్రాధాన్యత ఇస్తున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. “కష్టకాలంలో పార్టీని కాపాడింది మేమే ....ఇప్పుడు గుర్తింపు మాత్రం కొత్తగా వచ్చిన వారికే ” అంటూ పలువురు నేతలు మండిపడ్డట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ఉండనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఈ రహస్య భేటీతో ఇల్లంతకుంట కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఎన్నికల్లో గెలిచేదాక హరి కాళ్ళు హరిగే దాక, రాత్రంభవల్లు నిద్ర తిండితీకన లెక తిరుగుతూ గెలిపిస్తే కొత్తగా వచ్చినవారికి పట్టం కట్టుడు ఎంత వరకు సమంజసం అది ఎమ్మెల్యే కె తెలియాలి ఈ రోజు మేము లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట లో లేకుండా తుడుసుక పోయేది. కొన్ని గ్రామాలకు మాజీ నాయకులు పిలుస్తే కూడ రాకపోవడం, కొత్తగా వచ్చినవారు సమాచారం ఇస్తే తప్ప రావడం లేదని గ్రామాల కార్యకర్తలు ఉద్రేకంతో ఉన్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి కార్యకర్తలు సంతకాల సేకరణ చేసి హై కమాండ్ కు సమాచారం ఇవ్వనున్నట్లు తెలుస్తుంది ఎల్లవేళలా అందుబాటులో ప్రతి నాయకులకు, కార్యకర్తలకు , ప్రజలకు, అందుబాటులో ఉంటాను, ఎలాంటి ఆపద వచ్చినా ఐదు నిమిషాలలో మీదగ్గర అలిపోతాను, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ ఎక్కడ పొయాయి, వివిధ గ్రామాల నాయకులు , ప్రజలు, కార్యకర్తలు , అంటున్నట్లు వినిపిస్తున్నది

## బోదులబండ గ్రామానికి దక్కిన మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి

**నేలకొండపల్లి మండల**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొడాలి గోవిందరావు నియామకం**

**నేలకొండపల్లి మే 9 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బోదులబండ గ్రామానికి చెందిన కొడాలి గోవిందరావును నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆదేశాలు జారీ చేశారు. నేలకొండపల్లి మండలానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లేక దాదాపు 17 సంవత్సరాలు పూర్తయింది. 17సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బోదుల బండ గ్రామానికి కట్టెకోల నాగేశ్వరరావు పనిచేశారు. తెలంగాణ రాష్ట్రంలోబి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి నేలకొండపల్లి మండలానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లేకపోవడం గమనార్హం. ఇట్టికేలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను. కార్పొరేషన్ చైర్మన్ లను నియమించింది. అందులో భాగంగానే మండల స్థాయిలో ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను భర్తీ చేసింది. నేలకొండపల్లి మండల అధ్యక్ష పదవికి ఎంతోకాలంగా బీసీలు. ఎస్సీలు. మాకు కావాలి అంటే మాకు కావాలి అని కోరుకుంటున్న తరుణంలో ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొడాలి గోవిందరావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గోవిందరావు నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సర్పంచులు హర్షం ప్రకటించారు. గోవిందరావు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి. దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## నిరంతరం ప్రజా సేవలో ఉండాలి

**మాజీ మంత్రి జోగు రామన్న పిలుపు**

**ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌కు ఘన సన్మానం**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే09( మీడియా టుడే )**



మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్నను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో జోగు రామన్న ఎండీ అహ్మద్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిరంతరం ప్రజా సేవలో ముందుండాలని సూచించారు. అదేవిధంగా, ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అదిలాబాద్ వైస్ చైర్మన్ రోహిత్,ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ సాజిద్ కూడా అహ్మద్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ యునుస్ అక్బని ఎండీ అహ్మద్‌కు శాలువా కప్పి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్, ఫిరోజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలి

**పార్టీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినతి**

**మోతే మే 9 (మీడియా టుడే):**





బిఆర్ఎస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలని పార్టీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు శనివారం మోతే మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ నివాసానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తొలిత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించి బిఆర్ఎస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు అంశాన్ని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి దృష్టికి తీసుకువెళ్లాలని సంఘం నేతలతో కలిసి వినతి పత్రం అందజేసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది వికలాంగులు అనేక సామాజిక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు, దుర్భర జీవితాలు గడుపుతున్నారని వికలాంగుల సమస్యల గళాన్ని వినిపించడానికి రాష్ట్రంలో ఉన్న ఏ సకలాంగుల రాజకీయ నాయకుడు ముందుకు రావడం లేదని అందుకే అన్ని రాజకీయ పార్టీలు వికలాంగుల విభాగాలు ఏర్పాటు చేసి వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్ చేస్తుందని ఈ క్రమంలోనే బిఆర్ఎస్ పార్టీలో వికలాంగులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు ద్వారా,స్వతంత్ర భారత వనిలో 79 ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు రాజకీయ అవకాశాలు దక్కడంతోపాటు పార్టీ బలోపేతంలోనూ పార్టీ నిర్ణయాల్లోనూ వికలాంగులకు సరైన ప్రాధాన్యత లభిస్తుందని ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి పార్టీ వికలాంగుల విభాగం ఎంతగానో దోహదపడుతుందని. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ త్వరలో చేపట్టబోయే నూతన కార్యవర్గాల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పార్టీ వికలాంగుల విభాగాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలైన వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల పోస్టుల భర్తీ మరియు పెన్షన్ల పెంపు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం 2016 వికలాంగుల చట్టం అమలు స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ రిజర్వేషన్ వంటి ఇతర సమస్యలను పరిష్కరించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ పార్టీ పరంగా పోరాటం చేయాలని మాజీ ఐపీఎస్ అధికారి బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారికి విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో సంఘం మోతే మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ స్వేరోస్ మండల నాయకుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# యథేచ్ఛగా మట్టి దందా..

**-మామూళ్ల మత్తులో అధికారులు...**

**-పోలీసు, రెవెన్యూ, దళారులు కొమ్ముకై మట్టి దందా...**

**-రోడ్డుపై మట్టి పడిపోవడంతో వాహన దారులకు తిప్పలు..**




**నారాయణఖేడ్**

నాగల్ గిద్ద మండలంలో ఎక్కడి నుంచి అయినా మట్టి తరలించేందుకు పోవాలంటే అనుమతులు తప్పనిసరి.... మండలంలో అక్రమంగా మట్టి తరలించబోతున్న పట్టించుకోని అధికారులు కరువయ్యారు. పేదవాడికి మట్టి కావాలంటే ఎన్నో ఆంక్షలు పెట్టే అధికారులు, దళారులు, రెవెన్యూ, పోలీసు, దళారులు పర్మిషన్ తీసుకోకపోయినా ఎందుకు స్వేచ్ఛగా వదిలేస్తున్నారు. ఇష్టానుసారంగా ఎవ్వరికీ అందినంతవారు మాంజీరా నదిలో ఇష్టానుసారంగా మట్టిని తవ్వకొని రైతులకు 4000 నుంచి 4500 వరకు అన్ని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు. అధికారులు కుమ్ముకై మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. మండలంలో రెండు నెలల నుంచి మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి మట్టిని బీదర్ కు చెందిన నంబర్ లేని జెసీబీల సాయంతో టిప్పర్ లో నింపుకొని మండలంలోని పలు గ్రామాలకు తరలిస్తున్నారు. అనేకమంది అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. పోలీసు అధికారులు సైతం వత్తాసు పలుకుతూ టిప్పర్లను, జెసీబీలను పట్టుకొని ముడుపులు తీసుకొని వదిలేస్తున్నారు. మండలంలో జోరుగా దందా సాగుతుంది. మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి నింపడానికి జెసిబికి, తీసుకోవడానికి టిప్పర్లను, లెక్క కట్టి దళారులు ధర నిర్ణయించి రైతుల వద్ద ఒక్కొక్క రైతు వద్ద 4000 నుంచి 4500 వరకు డబ్బులు తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారు. సామాన్య ప్రజలు తమ పంట పొలాల్లోనికి తీసుకుపోవడానికి అధికారులు అడ్డుకుంటున్నారు. దళారులు ఉంటేనే తమకు వందుకోవచ్చు తప్ప రైతులు ఇవ్వరని రైతులకు మట్టిని కొట్టకుండా అడ్డుకుంటున్నారని సమాచారం. బీదర్ చెందిన వ్యక్తి ఇక్కడ వచ్చి టిప్పర్లను, జెసిబిలను సాయంతో మట్టిని తరలిస్తున్నారు. పేద రైతుల ఇంత ఇస్తేనే మట్టిని కొడతాం లేకుండే కొట్టమని డిమాండ్ తో డబ్బులు వసూలు చేస్తున్నారు. గ్రామంలో పేద ప్రజలకు పిడికెడు మట్టి కావాలంటే ఎన్నో ఆంక్షలు పెట్టే అధికారులు దళారులు, అధికారులు రోజుకు లక్షల రూపాయల మట్టిని తరలించి పోతున్నారు. ఇలాంటి పట్టింపు లేకుండా చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు. మండలంలో అధికార ప్రజా ప్రతినిధులు అండదండలతోనే వ్యవహారం జరుగుతుందని సమాచారం. రోజుకు వందల వేల ట్రిప్పులు మట్టిని అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వం ఆదాయానికి గండి కోడుతూ దళారులు అధికారులు జేబు నింపుకుంటున్నారు.. గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పట్టుకొని ఈ వ్యవహారం మొత్తం జరుగుతున్నప్పటికీ అధికారులు కన్నెత్తి చూడడం లేదని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యథేచ్ఛగా మైనింగ్ శాఖ అధికారులు మాత్రం అటువైపు కూడా కన్నెత్తి చూడలేదు. అదే అదునుగా భావించిన దళారులు యథేచ్ఛగా మట్టిని తరలించకపోయి జేబులు నింపుకుంటున్నారు. ఎన్ని వేల ట్రిప్పులు మట్టి తరలించకపోయిన మైనింగ్ శాఖా అధికారులు పట్టించుకోకపోవడంపై రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారిపై ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయి

**కరీంనగర్ బంద్ పిలుపు దేనికి సంకేతం : వొడితల ప్రణవ్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 09 :**

కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళాడు,తన రాజకీయం కోసం ఎవరినైనా బలి చేస్తాడు. కెటిఆర్ ఫ్రస్టేషన్ లో ఉన్నాడు,అధికార దాహం కోసం ముఖ్యమంత్రిపై విమర్శలు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో మండిపడిన హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్..బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు లోలోపల ఒప్పందం కుదుర్చుకొని పైకి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నట్టు నటించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ విమర్శించారు.శనివారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ బంద్ కు బిఆర్ఎస్ నాయకులు పిలునివ్వడం దేనికి సంకేతమని,ప్రజల కష్టాలు తీర్చడానికి ఈ బంద్ ఆ లేక వ్యక్తిగత బలప్రదర్శన చూపెట్టడానికి,చిల్లర రాజకీయం చేయడానికి ఈ బంద్ చేస్తున్నారో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తెలపాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో సహేతుక విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిగత విషయాలు,విమర్శలు చేయడం మంచిది కాదని,మొదటినుండి చెప్తున్నట్లు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు రెండూ దొందు దొందే అని పైకి కొట్లాడినట్టు నటించినా లోపలికి ఒక్కటే అని అన్నారు.పీఎంజె షాపు లో బాధితులకు న్యాయం చేస్తామని,అలాగే నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని పోలీసులు విచారణగా చేపట్టి,తమ విధి నిర్వహణ వారు చేస్తున్నారని,స్వయంగా ముఖ్యమంత్రే,హోంశాఖ మంత్రిగా ఉండడం ఈ కేసులో నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.పోలీసుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లాడడం మంచిది కాదని,దొంగతనాన్ని కూడా రాజకీయం కోసం వాడుకోవడం ఎంత వరకు సబబు అని మండిపడ్డారు.సోషల్ మీడియాలో రీల్స్ మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద కౌశిక్ రెడ్డికి లేదని,వావిలాల సమీపంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను పరామర్శించే సమయంలో లేదా అని మండిపడ్డారు.

**కరీంనగర్ జిల్లా ప్రశాంతంగా ఉంది..ఎలాంటి ఆందోళన లేదు...**

బాధ్యతాయుత పదవిలో ఉన్న కేంద్ర హోం మంత్రి సహాయ మంత్రి బండి సంజయ్,హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి తప్ప,కరీంనగర్ జిల్లాలో ఏదో జరుగుతుంది అన్నట్టు సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయడం సబబుకాదని,అలాంటిది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్లలో నేర నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు.కౌశిక్ రెడ్డికి పోలీసు వాహనాలను ముందు వెనకాల ఉంచుకోవాలనే సోకు ఉందని అందుకే ఇలా హైలెట్ కావాలని లేనివి ఉన్నట్టుగా కల్పిస్తున్నాడని అన్నారు.హుజురాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళి అక్కడ చిల్లర రాజకీయ వేషాలు వేస్తున్నాడని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే అంటే ఛి ఛీ అనే స్థాయికి తీసుకొచ్చాడనీ,ఎమ్మెల్యేగా అయి ప్రజలను పీడించడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని మండిపడ్డారు.

## ఆరవ రోజుకు చేరుకున్న శ్రామినర్స్ శిబిర్

**ముధోల్ మే 09 మీడియా టుడే ప్రతినిధి**



మండలం కేంద్రంలోని ఉన్న జంబూ ద్వీప్ బుద్ధ విహార్ నాగార్జున నగర్ వద్ద భారతీయ బౌద్ధ మహా సభ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ నేతృత్వంలో శ్రామినర్స్ శిబిర్ ఏర్పాటు చేశారు. 22 మంది శ్రామినర్స్ శిబిర్ లో కూర్చున్నారాని ఈ నెల 4 నుండి శ్రామినర్స్ శిబిర్ ప్రారంభం అయిందని శ్రామినర్స్ శిబిర్ ఆరవ రోజుకు చేరుకుందాని అన్నారు. ఈ కార్యక్రమం నెల10 నా ముగుస్తుందాని రమేష్ పేర్కున్నారు, శ్రామినర్స్ శిబిర్ కార్యక్రమంలో ప్రతి రోజు సంఘ పాల్ బంతే ద్వారా బుద్ధుడు జీవిత చరిత్ర పై ప్రవచనం ఉంటుందని బుద్ధుడు సిద్దాంతాలు పాటించి మధ్యాహ్నం ఒకే పూట భోజనం చేసి నిత్యం బుద్ధుడు ను స్మరించుకుంటారాని అన్నారు. ప్రజలు ముగింపు కార్యక్రమనికి పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

## బెక్కెం ఆలయ భూముల కౌలు వేలం విజయవంతం

**రూ.4.24 లక్షల ఆదాయం**

**మీడియా టుడే న్యూస్ మే 9 చిన్నంబావి**



చిన్నంబావి, మండలంలోని బెక్కెం గ్రామంలో ఉన్న బెక్కేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి దేవస్థానాలకు చెందిన వ్యవసాయ భూములను శనివారం బహిరంగ వేలం ద్వారా రైతులకు కౌలుకు ఇచ్చారు. ఈ వేలం ద్వారా దేవస్థానాలకు మొత్తం రూ. 4.24 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రామేశ్వర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మధుసూదన్ తెలిపారు. బెక్కేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన 19 ఎకరాల 20 గుంటల సాగుభూమిని కౌలుకు ఇవ్వగా రూ. 2.82 లక్షలు సమకూరాయి. అలాగే చెన్నకేశవ స్వామి దేవస్థానానికి చెందిన సర్వే నంబర్ 108లోని 11 ఎకరాల 23 గుంటల భూమిని లీజుకు ఇవ్వడం ద్వారా రూ. 1.42 లక్షల ఆదాయం లభించింది. వేలంలో పాల్గొన్న రైతులకు రెండు సంవత్సరాల పాటు సాగు హక్కులు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఆలయ భూములను పారదర్శకంగా వేలం వేయడం ద్వారా దేవస్థానాల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విమలింక శివకుమార్, గజ్జల ఈదన్న, బిచ్చన్న, గొల్ల శేఖర్, గొల్ల లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ)**

**జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే09 ( మీడియా టుడే )**

ఆసిఫాబాద్ యువత సమాజ సేవలో నిరంతరం ముందుండాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టి యు డబ్ల్యు జే) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని వారసంత సందర్భంగా యు బీ వై (ఖదీ) ఫౌండేషన్ అధ్యక్షులు ఉబెద్ బీన్ యాహియా (తారిఖ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి తారిఖ్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా సామాజిక బాధ్యతను చాటుకోవాలని ఆయన సూచించారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు బీ వై ఫౌండేషన్ అధ్యక్షులు ఉబెద్ బీన్ యాహియా, యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు మెహరాజ్ హుస్సేన్, తహేర్, అబ్దుల్ అఖిబ్, ఉమర్ అఫ్సారి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, రైతు నమోదు ప్రక్రియలపై దృష్టి సారించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే09( మీడియా టుడే )**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, రైతు నమోదు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి త్రాగునీరు, నీడ ఏర్పాటు చేసి తూకం యంత్రాలు, బాడీ క్లీనర్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియ అన్ని జిల్లాలలో 100 శాతం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. జనగణన 2027 లో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ గణన కార్యక్రమం నిర్వహించాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఈ నెల 11వ తేదీ నుండి ఇండ్ల గణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను కార్యాచరణ ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభించనున్న ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహణ కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు అభివృద్ధి శాఖ రైతు వారం



**మీడియా టుడే గరిడేపల్లి మే9:**

ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈరోజు రాయినిగూడెంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రైతు వారం అనే ప్రోగ్రామ్ను నిర్వహించడం జరిగింది అది రాయినిగూడెం గ్రామం సూరల్ దేవి చెరువు దగ్గర ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం ను సర్పంచి గుండు రామంజి గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగ ఇరిగేషన్ ఈ ఈ రామ్ కిషోర్ గారు డి ఈ నవికాంత్ మేళ్లచెరువు చింతలపాలెం డి ఇ హరి కృష్ణ గారు హుజూర్నగర్ మఠంపల్లి డి ఈ వెంకటేశ్వర్లు గారు ఏఈ లు జీవన్ కుమార్ వీరబాబు సిద్దార్థ ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు మాజీ ఎంపిటిసి సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవదానం కార్యదర్శి సునీత గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంభయ్య గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు అమరారపు కర్ణాకర్ గుండు గురవయ్య త్రిమెతిరాజు కంపాటి రాజు వర్క్ ఇన్స్పెక్టర్లు లస్కార్లు గ్రామ మమ్ములో రైతులు గుండు వీరస్వామి గుండు అశోకు గుండు నరేష్ గుండు ప్రవీను గుండు అంజయ్య మేకపోతుల రాంబాబు కుక్కడపు శ్రీను మేకపోతుల బాలయ్య గుండు అంజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# జన సేవా కనెక్ట్ కింద ఆధునిక పోస్టాఫీసు ప్రారంభం

**ముంబై అంధేరి రైల్వే స్టేషన్ పోస్టాఫీసును ప్రారంభించిన కేంద్ర మంత్రి సింధియా**

**మహారాష్ట్రలో తొలి ఫ్యూచర్ రెడీ పోస్టాఫీసు**

**దేశంలో రెండో జన సేవా కనెక్ట్ కేంద్రంగా గుర్తింపు**

**17 రాష్ట్రాల్లో 40 పోస్టాఫీసుల్లో ప్రయోగాత్మక అమలు**




**ముంబై, మే 9**

కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముంబైలోని అంధేరి రైల్వే స్టేషన్ పోస్టాఫీసును ఆధునికీకరించిన "ఫ్యూచర్ రెడీ పోస్టాఫీసు"గా ప్రారంభించారు. తపాలా శాఖ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "జన సేవా కనెక్ట్" కార్యక్రమంలో భాగంగా ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. అంధేరి రైల్వే స్టేషన్ పోస్టాఫీసు మహారాష్ట్రలో తొలి జన సేవా కనెక్ట్ పోస్టాఫీసుగా నిలవగా, దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో ప్రారంభమైన రెండో పోస్టాఫీసుగా గుర్తింపు పొందింది. ప్రజలకు వేగవంతమైన, సాంకేతిక ఆధారిత సేవలు అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. దేశంలోని 17 రాష్ట్రాల్లో ఎంపిక చేసిన 40 పోస్టాఫీసుల్లో ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. పోస్టాఫీసులను ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సింధియా మాట్లాడుతూ, పోస్టల్ సేవలను డిజిటల్ సాంకేతికతతో అనుసంధానం చేసి ప్రజలకు సులభమైన సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు తపాలా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఫడ్నవీస్ మాట్లాడుతూ, ఆధునికీకరించిన పోస్టాఫీసులు ప్రజలకు సమయపాలనతో కూడిన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయడంలో ఇటువంటి కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పోస్టల్ సేవల ఆధునీకరణకు జన సేవా కనెక్ట్ కార్యక్రమం కొత్త దిశానిర్దేశం చేస్తోందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# హోర్ముజ్‌లో కలకలం..

**నావలో మంటలు.. భారతీయుడి మృతి**

**ఇరాన్, మే 9 :**

హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఒక నావలో మంటలు చెలరేగడంతో ఒక భారతీయ నావికుడు కన్నుమూసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఘటనలో మరో నలుగురు గాయాలపాలైనట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో నావలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. మంటలు చెలరేగటానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది.

ఘటనలో గాయపడ్డ వారికి దుబాయ్‌లో వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై దుబాయ్‌లోని భారతీయ కాన్సులేట్ కూడా స్పందించింది. క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శించామని తెలిపింది. నావ యజమానితో నిత్యం అందుబాటులో ఉన్నామని కూడా పేర్కొంది. అన్ని రకాల సాయాలను అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటన విచారకరమని కూడా పేర్కొంది. ఇరాన్, యూఎస్ మధ్య హోర్ముజ్ వేదికగా ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న వేళ ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. శుక్రవారం హోర్ముజ్‌లో ఇరాన్, యూఎస్ దళాలు పరస్పరం కాల్పులకు దిగిన విషయం తెలిసిందే. మొదట కాల్పులకు దిగింది అమెరికాయేనని ఇరాన్ ఆరోపించింది. నౌకలను, సాధారణ పౌరులను అమెరికా టార్గెట్ చేసిందని ఆరోపించింది. కానీ ఇరాన్ దాడులకు తాము ప్రతిదాడులు మాత్రమే చేశామని అమెరికా తేల్చి చెప్పింది. ఈ కాల్పులను చిన్న విషయంగా కొట్టిపారేసిన యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆ తరువాత ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. చర్చలను మళ్లీ ప్రారంభించకపోతే ఇలాంటి దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103